ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
శుక్రవారం 24 జనవరి 2025



గుంటూరు : మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు, ఇండస్ట్రియల్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్‌లంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ, టీడీపీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు తదితరులు



లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ పోటీల్లో విజేతగా నిలిచిన గుంటూరు జిల్లా జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న అంబటి రాయుడు

అమ్మాయిలే కావాలి



దత్తతకు పెరుగుతోన్న డిమాండ్

ముగ్గురే పిల్లలు.. పదుల సంఖ్యలో దరఖాస్తులు

దత్తత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తోన్న జంటలు

అనాథ శరణాలయాల్లో అనేక మంది ఉన్నా ప్రహసనంలా ప్రక్రియ



అమ్మా నాన్న.. అన్న పిలుపు కోసం. అదీ అమ్మాయిలతోనే అనిపించుకోవాలనుకునే వారు రోజురోజుకు ఎక్కువ అవుతున్నారు. గతంలో అబ్బాయిలు కావాలని ఎదురుచూసేవారు. సంతానంలో అమ్మాయి ఉన్నా అబ్బాయి పుట్టేవరకు బిడ్డలను కనేవారు. ఇక సంతానం కలగని వారు దత్తతలో అబ్బాయిలకే ప్రాధాన్యం ఇచ్చే వారు. వరుసగా అమ్మాయిలు జన్మిస్తున్నా తప్పనిసరి పరిస్థితుల్లో అబ్బాయిలను దత్తత తీసుకునేందుకు ఆసక్తి చూపేవారు. అయితే కాలంతో పాటు తల్లిదండ్రుల్లోనూ మార్పులు వచ్చాయి. గత కొంతకాలంగా సంతానంగా లేదంటే దత్తత విషయంలోనూ అమ్మాయిలే కావాలంటున్నారు. ప్రేమ, ఆప్యాయతలు పంచే విషయంలో ఆడపిల్లలే మెరుగని, అలాగే వివాహం అనంతరం ఆడపిల్ల వైపు నుంచి ఉండే బంధుత్వం మరింత బలంగా ఉంటుందని అనేకమంది అభిప్రాయం. అందుకే ఎక్కువ మంది దత్తత విషయంలో ఆడపిల్లల వైపే ఆసక్తి చూపుతున్నారు. ఇక దత్తత ఓ ప్రహసనంలా మారడంతో తల్లిదండ్రులు లేక పిల్లలు, ఆ పిల్లలను తమ వద్దకు వచ్చే మార్గం లేక తల్లిదండ్రులు మోడులా మిగిలిపోతున్నారు.

సులభతరం చేయాలి

పిల్లల దత్తతను సులభతరం చేయాలని అమికస్‌క్యూరిగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది పీ శ్రీరఘురాం ఇటీవల హైకోర్టుకు నివేదించారు. దత్తత ప్రక్రియ జటిలం అవ్వడంతో పిల్లలు కావాలనుకునేవారు చట్ట వ్యతిరేఖ మార్గాలను ఆశ్రయిస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో దత్తత ప్రక్రియను సులభతరం చేయాలని ఆయన సూచించారు. కోర్టు ముందు ఉన్న అనేక శిశు విక్రయ కేసుల్లో తల్లి, లేదా తండ్రి అనుమతితోనే జరిగిందని, అయినా దత్తత తీసుకున్న వారు కోర్టు మెట్లు ఎక్కుతున్నారన్నారు. శిశువులను విక్రయించిన తర్వాత అనేక మంది తమ పిల్లలు అదృశ్యమయ్యారని ఫిర్యాదు చేస్తున్నారని వీటిని అరికట్టేందుకు దత్తత సులభతరం చేయాలన్నారు.



ఆశలు అడియాసలు..

భగవంతుడు పిల్లలను ఇవ్వకుండా చిన్న చూపు చూస్తే.. నియమాలు, నిబంధనలు పేరుతో దతత్త ప్రక్రియ ప్రహసంగా మారి అమ్మ, నాన్న పిలుపులకు దూరం చేస్తుంది. అనాథ పిల్లలకు అమ్మ, నాన్న అవుతామన్నా దత్తత నిబంధ నలు వారిని అనేక ఇబ్బందులు పెడుతున్నాయి. చట్టబద్ధంగా పిల్లలను పొందాలనుకునే జంటల ఆశలు అడియాసలుగా మిగిలిపోతున్నాయి. ప్రవాసనంలా మారిన దత్తత ప్రక్రియ ఇందుకు ఒక కారణం. అందుబాటులో పిల్లలు లేకపోవడంతో అనేక మంది దత్తత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు.



గుంటూరు(తూర్పు), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వైవాహిక జీవిత బంధం మరింత బలోపేతం కావడానికి తొలి అడుగు పిల్లలు. మాతృత్వ మాధుర్యాన్ని అనుభవించాలని ప్రతి తల్లికి.. భుజాలపై మోస్తూ గుండెలపై ఆడించుకోవాలని ప్రతి తండ్రికి ఆశ ఉంటుంది. ఆ అల్లర్లను భరించాలని, పిల్లలను పెద్ద చేసి సమాజంలో మంచి పౌరుడుగా తీర్చి దిద్దాలని ప్రతి తల్లి తండ్రి కలలు గంటారు. అందుకే సంతానం కోసం ప్రతి జంట తహతహలాడుతుంటోంది. అయితే గతంలో సంతానం విషయంలో అబ్బాయిలు ఉండాలని తల్లిదండ్రులు భావించేవారు. అబ్బాయిల కోసం ఎదురుచూసేవారు. అమ్మాయిలు ఎంతమంది ఉన్నా ఒక్క మగ నలుసు పుట్టాలని కోరుకునేవారు. సంతాన భాగ్యానికి నోచుకోలేని జంటలు అనాథ పిల్లలను దత్తత తీసుకుని క్రమంలోనూ అబ్బాయిల వైపే మొగ్గు చూపేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి కనుమరుగైంది. అబ్బాయిల కంటే అమ్మాయిలు సంతానంగా ఉండాలని కోరుకుంటున్నారు. దత్తత తీసుకునే విషయంలో అమ్మాయిల కోసం దరఖాస్తు చేసుకునే వారే ఎక్కువ అవుతున్నారు. అమ్మాయి చేత అమ్మ, నాన్న అని పిలిపించుకోవాలని కలలుగంటున్నారు.

పిల్లల కోసం తహతహ..

ఇక పిల్లలు పుట్టరు అనుకునే వారే దత్తత తీసుకుంటారని చాలామంది అనుకుంటారు. కానీ వీరితో పాటు అనాథ పిల్లలను పెంచాలనుకునేవారు. పిల్లలు ఉన్నా కానీ మరొకరిని పెంచే శక్తి ఉన్నవారు. పిల్లలను కనడం ఇష్టం లేనివారు, జన్యుపరమైన లోపాలతో బాధపడు తున్నవారు. వివిధ కారణాల వల్ల పిల్లలను మధ్యలో కోల్పోయిన వారు, అండగా ఉంటారని 15-18 వయస్సు కలిగిన పిల్లలు కావాలనుకునేవారు, అందరూ మగపిల్లలు ఉన్నచోట ఆడపిల్ల కావాలని, ఆడపిల్లలు ఉన్నచోట మగపిల్లలు కావాలని.. ఇలా అనేక రకాల కారణాలతో పిల్లలను దత్తత తీసుకుంటున్నారు. అందుకే జిల్లాల్లో దత్తత దరఖాస్తులు వందల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి గాక రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరిగా పూర్తి చేయక వివ రాలు నమోదు కానివారు, అసలు ఎక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలో తెలియని జంటలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి సంఖ్యతో పోల్చుకుంటే వీటి సంఖ్య రెట్టింపు అవుతుంది. గతంలో బంధువుల పిల్లలను దత్తత తీసుకునే సంప్రదాయం ఉండేది. కానీ వారి పెంపకంలో పూర్తి అధికారాలు తమతో పాటు బంధువులకు కూడా ఉంటున్నాయి. దీంతో తల్లిదండ్రుల బాధ్యతను పూర్తిగా ఆ స్వాదించలేక బయటి పిల్లలను దత్తత తీసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

దరఖాస్తులు పెండింగ్..

ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి 2021- 2022 ఏడాదికి 48, 2022-23లో 40, 2023-24లో 43 జంటలు (మిగతా 6వ పేజీలో)

సీఆర్‌డీఏ కమిషనర్‌గా
కన్నబాబు బాధ్యతల స్వీకరణ



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(సీఆర్‌డీఏ) కమిషనర్‌గా కన్నబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం సీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చిన ఆయనకు అడిషనల్ కమిషనర్లు మల్లారపు నవీన్, జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన కన్నబాబు సీఆర్‌డీఏ అధికారులను పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత సీఆర్‌డీఏ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమావేశమయ్యారు. అమరావతి రాజధాని అభివృద్ధి ప్రాజెక్టు పనులకు సంబంధించిన అంశాలపై సమీక్ష చేశారు.

అమరావతికి శాశ్వతంగా వరద విముక్తి

- అదనపు పంపింగ్ స్టేషన్ల డీపీఆర్‌కు టెండర్లు
- కొండవీడు వాగు, ఉండవల్లిలో పంపింగ్ స్టేషన్లు


(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రాజధాని అమరావతిలో శాశ్వత వరద విముక్తికి వీలుగా అమరావతి రాజధాని అభివృద్ధి సంస్థ(ఏడీసీఎల్) మరో రెండు ముఖ్యమైన ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది. రాజధానికి వెళ్లే కరకట్ట రోడ్డుకు అనుసంధానంగా ప్రకాశం బ్యారేజీ సమీపంలో కొండవీడు వాగు పంపింగ్ స్టేషన్‌కు సమాంతరంగా మరో అదనపు పంపింగ్ స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న పంపింగ్ స్టేషన్ పక్కనే దీనిని ఏర్పాటు చేస్తారు. అలాగే, ఉండవల్లి సమీపంలోని గ్రావిటీ కెనాల్ పంపింగ్ స్టేషన్‌కు సమాంతరంగా మరో పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తారు. ఈ రెండు పంపింగ్ స్టేషన్ల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. డీపీఆర్ రూపకల్పన కోసం గురువారం ఏడీసీఎల్ టెండర్లు పిలిచింది.

ప్రోత్సాహకాలేవి?

- పది విద్యార్థులపై జడ్పీ చిన్నచూపు
- పరీక్షలు సమీపిస్తున్నా అధికారుల నిర్లక్ష్యం
- విద్యార్థులకు అందని విద్యాజ్యోతి.. అల్పాహారం
- నిధులు కేటాయించని జిల్లా పరిషత్ పాలకవర్గం
- పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు.. విద్యార్థుల ఆకలి కేకలు
- ప్రతీ ఏటా ఈ పాటికి పాఠశాలల్లో మెటీరియల్ పంపిణీ

- ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి. 100 రోజుల ప్రణాళిక ప్రకారం విద్యార్థులను తీర్చిదిద్దాలి. ఎక్కడా అలసత్వం వద్దు... అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.
- పాఠశాలల్లో ఇటీవల ముగిసిన ఎఫ్ఏ -1, 2 పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించారు. వారిని ఉపాధ్యా యులు దత్తత తీసుకుని చదివించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.



తెనాలి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పదిలో మెరుగైన ఫలితాల కోసం.. అటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించింది. ఇటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు చర్యలకు ఉపక్రమించారు. అయితే జిల్లాపరిషత్‌లో మాత్రం స్పందన లేదు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నా పాలకవర్గం కానీ, అధికారులు కానీ విద్యార్థులకు అందించాల్సిన ప్రోత్సాహకాల గురించి పట్టించుకోవడంలేదు. ప్రతీ ఏటా ఈ పాటికి విద్యార్థులకు మెటీరియల్‌తో పాటు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు బలవర్ధమైన అల్పాహారాన్ని అందించేవారు. అయితే వీటికి సంబంధించి ఇంతవరకు జడ్పీ నిధులు కేటాయించలేదు. పరీక్షలకు ఇంకా 52 రోజులే సమయం ఉంది. పరీక్షలకు మూడు నెలలకు ముందుగా జడ్పీ అందించే విద్యాజ్యోతి మెటీరియల్ ఇంకా సిద్ధమే కాలేదు. పాఠశాలల వారీగా అందించాల్సిన అల్పాహారం పంపిణీ చేయడంలేదు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థుల్లో నిస్పృహ, నిస్తేజం నెలకొన్నాయి. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే సొంతగా విద్యార్థులకు అల్పాహారం అందిస్తుంటే, మరికొన్నిచోట్ల దాతల సహకారంతో అందిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరానికి అల్పాహారం, విద్యాజ్యోతి మెటీరియల్ అందకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లోనూ ఆందోళన నెలకొంది. జిల్లాల పునర్విభజనతో గుంటూరు జిల్లా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలుగా విడిపోయినా, జడ్పీ మాత్రం ఇంకా ఉమ్మడి జిల్లా పరిధిలోనే కొనసాగుతోంది. అంటే గుంటూరులో ఉన్న జడ్పీ నుంచే మెటీరియల్, అల్పాహారానికి సంబంధించిన నిధులు మూడు జిల్లాలకు అందాలి. కానీ విభజన పాపంలా మారిందో, నిధుల లేమి కారణాలో తెలియదు కానీ పది విద్యార్థులు నష్టపోవాల్సి వస్తోంది. గుంటూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు 11,092 మంది ఉంటే, బాపట్ల, పల్నాడు జిల్లాలో మరో 28,202 మంది

(మిగతా 6వ పేజీలో)

తల్లిదండ్రులపై భారం

పదోతరగతి చదువుతున్న చిన్నారులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపకరించే విద్యాజ్యోతి పేరుతో మెటీరియల్‌ను జిల్లా పరిషత్ ప్రతి సంవత్సరం అందించడం ఆనవాయితీ. అయితే ఈ మెటీరియల్‌ను పరీక్షలకు కనీసం మూడు నెలల ముందు అందించేవారు. మొదటి నుంచి ఈ మెటీరియల్‌ను విద్యా సంవత్సరం ప్రారంభంలో కానీ, కనీసం మధ్యలో ఎఫ్ఏ పరీక్షలు జరిగేటప్పుడైనా అందించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరానికైతే మరీ దారుణంగా పరీక్షలకు 52 రోజుల గడువు ఉన్నా మెటీరియల్ జాడలేదు. దీంతో విద్యార్థులు మార్కెట్‌లో దొరికే గైడ్‌లు కొనుగోలు చేసి వాటి ఆధారంగా పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఏడు సబ్జెక్టులకు సంబంధించి గైడ్ల కొనుగోలుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు తల్లిదండ్రులపై అదనపు భారం పడుతోంది. అదే జడ్పీ నుంచి విద్యాజ్యోతి మెటీరియల్ అంది ఉంటే ఈ భారం పడేదికాదు.



హుండీలో రూ.2 వేల నోట్లు
- వైకుంఠపురం వెంకన్న ఆలయంలో రూ.2.44 లక్షల విలువైన 122 నోట్లు లభ్యం

రంగా వర్సిటీకి అవినీతి రంగు!
- గత ఏడాది ఎన్నికలకు ముందు దోచేశారు
- సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతుల్లో భారీ అక్రమాలు

మెయిన్‌లో..

రెండు నెలలైనా.. జాప్యమే

డొంకరోడ్డులో పనులు యథాతథం

వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు

రైల్వే, కార్పొరేషన్ల మధ్య సమన్వయ లోపం

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తాం.. రాకపోకలు పునరుద్ధరిస్తాం.. అని నగర పరిధిలోని డొంకరోడ్డులో మూడు వంతెనల పనులను రైల్వే శాఖ చేపట్టింది. అయితే రెండు నెలలు దాటినా ఆ పనులు ఒక కొలిక్కి రాలేదు. అసలు పనులు ఎప్పటికి పూర్తి అవుతాయనేది చెప్పలేకపోతున్నారు. రైల్వే, నగర పాలక సంస్థ అధికారుల మధ్య సమన్వయ లోపంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. మూడు వంతెనల రోడ్డుని మూసేయడంతో వాహన చోదకులు రెండు నెలలుగా నరకం చూస్తున్నారు. రాకపోకలకు శంకర్‌విలాస్ బ్రిడ్జి ఉపయోగిస్తుండటంతో ప్రజలు ట్రాఫిక్ కష్టాలతో అల్లాడుతున్నారు. గుంటూరు రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాంల పొడవు పెంచేందు కోసం డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద మరో రెండు రైలు మార్గాలను నిర్మించేందుకు రైల్వే శాఖ నగరపాలకసంస్థ, పోలీసు శాఖలకు నివేదించి రెండు నెలల క్రితం ఆ మార్గంలో బ్రేక్‌డౌన్ తీసుకొన్నది. రెండు నెలల వ్యవధిలో ఈ పనిని పూర్తి చేయాల్సి ఉన్నది. రెండు నెలలు పూర్తి అవుతున్నా మూడొంతెనల వద్ద రైల్వేశాఖ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. కేవలం పెద్ద గొయ్యి తవ్వి వదిలేసింది. అందులోకి డ్రెయినేజీ నీరు వచ్చి చేరి ప్రమాదభరితంగా మారింది. మరోవైపు బుచ్చయ్యతోట మార్గంలో నగరపాలకసంస్థ పైపులైన్లు కోసం తవ్వేసింది. పనులకు సంబంధించి ప్రణాళిక, సంబంధిత శాఖల మధ్య సమన్వయం లేకుండా వంతెన విస్తరణ పనులు చేపట్టడం నగర ప్రజలకు శాపంగా మారింది. మరో రెండు నెలలైనా డొంకరోడ్డు మూడొంతెనల మార్గం తెరుచుకుంటుందో, లేదోనన్న అనుమానాలు నెలకొన్నాయి. నగరపాలకసంస్థకు చెందిన తాగునీటి పంపింగ్ మెయిన్ లైన్లు ఈ వంతెన మార్గంలో ఉన్నాయి. వాటిని అక్కడి నుంచి తొలగిస్తే తప్ప నూతన వంతెన నిర్మించలేని పరిస్థితి. అలానే డ్రెయినేజీని కూడా మళ్లించాలి. ఈ రెండు పనుల్లో జాప్యం తలెత్తడంతో మట్టిపని మినహా నిర్మాణపరంగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఇప్పుడు నగరపాలకసంస్థ వాటర్ సప్లై బ్రేక్‌డౌన్ తీసుకుని పనులు చేస్తున్నది. కాగా ఇక్కడ బ్లాకులను తెచ్చి అమర్చుతారా/అక్కడే వంతెన నిర్మాణం చేస్తారా అన్నది సస్పెన్స్‌గా మారింది. ఈ పనులపై కలెక్టర్, డీఆర్ఎం స్థాయిలో సమీక్షలు జరగకపోతే మరింత జాప్యం జరిగి ప్రజలను ఇబ్బంది పెట్టేలా ఉన్నాయి.





డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద రైల్వే శాఖ వంతెన నిర్మాణం కోసం తవ్వి వదిలేసిన గుంత



ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్, రామకృష్ణ

ఎస్‌ఆర్‌ఎంలో సిస్టమ్స్ ఇంజనీరింగ్ సమ్మిట్

మంగళగిరి సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో రెండు రోజులపాటు జరిగే సిస్టమ్స్ ఇంజనీరింగ్ సమ్మిట్ గురువారం ప్రారంభమైంది. వర్సిటీలోని అబ్దుల్ కలాం ఆడిటోరియం వేదికపై వర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మిట్‌ను ప్రారంభించారు. ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ ఎండీ దాసరి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు, సీఈవోలు, పరిశోధనా రంగానికి చెందిన నిపుణులు పాల్గొన్నారు. వీసీ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో వర్సిటీలు సైతం పాఠ్య ప్రణాళికను తదనుగుణంగా మార్చుకోవాలని సూచించారు. రామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలు సిస్టమ్స్ ఇంజనీరింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాయని, నూతన ప్రాజెక్టుల ఆవిష్కరణకు సిస్టమ్స్ ఇంజనీరింగ్ దోహదపడుతుందని తెలిపారు. ఏవియేషన్, రైల్వేస్, ఎలక్ట్రికల్స్, ఆటోమొబైల్ రంగాల్లో సిస్టమ్స్ ఇంజనీరింగ్ నిపుణులకు మంచి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్‌ఆర్‌ఎం-ఎఫ్ట్రానిక్స్ మధ్య ఎంవోయూ కుదిరింది. ఇంకోస్ సంస్థ వివిధ యూనివర్సిటీలతో ఎంవోయూ చేసుకుంది.విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వీసీ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఏపీ వీఐటీ వీసీ డాక్టర్ ఎస్‌వీ కోటారెడ్డి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ గంగాధరరావు, బోయింగ్ సంస్థ ఫెలో డాక్టర్ యోగానంద్, ఎస్‌ఆర్‌ఎం అసోసియేట్ డీన్ డాక్టర్ మహేశ్వర్ ద్వివేది, ఈసీఈ హెడ్ డాక్టర్ సునీత పాల్గొన్నారు.



ధీరజ్ శ్రీకృష్ణను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

ఏషియన్ యోగాలో భాష్యం విద్యార్థికి బంగారు పతకం

గుంటూరు (విద్య), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): భాష్యం విద్యార్థులు చదువుతోపాటు ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వంగా ఉందని సంస్థలు చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఇటీవల సింగపూర్‌లో జరిగిన యోగ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన 9వ తరగతి విద్యార్థి ధీరజ్ శ్రీకృష్ణ అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6 నుంచి మూడు రోజులపాటు సింగపూర్‌లో జరిగిన ఏషియన్ యోగ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ధీరజ్ కృష్ణ ఒక పసిడి, రెండు రజిత పతకాలు, ఒక కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. జూనియర్ విభాగంలో తలపడిన ధీరజ్ కృష్ణ ఆర్టిస్ట్ యోగాలో పసిడి పతకం, యోగాసన ఆర్టిస్ట్ ఫెయిర్‌యోగాలో రజిత పతకం, రిథమిక్ యోగాలో కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థి ధీరజ్ శ్రీకృష్ణ మాట్లాడుతూ యోగాలో ప్రతిభ చూపుతున్న తనకు రూ.లక్ష చైర్మన్ భాష్యం రామకృష్ణ ప్రోత్సాహకంగా అందించారని తెలిపారు. ధీరజ్ శ్రీకృష్ణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు నాణ్యమైన భోజనం

- మార్కెటింగ్ డైరెక్టర్ సునీత
- తొలి రోజు 1100 మంది రైతులకు వడ్డన
- గతేడాది 1.50 లక్షల మందికి లబ్ధి



భోజనం వడ్డిస్తున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత, యార్డు పర్సన్ ఇన్‌చార్జ్ భార్గవ తేజ

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన మిర్చియార్డులో మిరపకాయలను అమ్మకానికి తీసుకొచ్చే రైతులకు ఉచితంగా నాణ్యమైన భోజనాన్ని వడ్డిస్తామని మార్కెటింగ్ శాఖ కమిషనర్, డైరెక్టర్ విజయ సునీత తెలిపారు. గురువారం మధ్యాహ్నం మిర్చియార్డులోని రైతు భోజనశాలలో ఆమె మార్కెట్ కమిటీ పర్సన్ ఇన్‌చార్జ్, జాయింట్ కలెక్టర్ అమిలినేని భార్గవతేజతో కలిసి రైతులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రైతులకు స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ సందర్భంగా వారితో కాసేపు సంభాషించారు. రైతులు మాట్లాడుతూ తమకు ప్రస్తుతం యార్డులో క్వింటాల్‌కు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకే రకాన్ని బట్టి ధర వస్తుందని, ఇది రూ. 20 వేలు దాటేలా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు కమిషనర్ విజయ సునీత స్పందిస్తూ తాము త్వరలోనే కమీషన్, ఎగుమతి వ్యాపారస్తులతో సమావేశాలు నిర్వహించి ధర పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజనం గురించి మాట్లాడుతూ గతేడాది సీజన్‌లో 1.50 లక్షల మంది రైతులకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఈ సంవత్సరం కూడా అంతకంటే ఎక్కువ మందికే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడతామన్నారు. భోజనంలో ఎక్కడా నాణ్యత తగ్గకుండా నిరంతరం మార్కెటింగ్ అధికారులతో పర్యవేక్షణ జరిపిస్తామన్నారు. పర్సన్ ఇన్‌చార్జ్ భార్గవ తేజ మాట్లాడుతూ మిర్చియార్డులో రైతే రారాజని చెప్పారు. రైతుకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూసుకొనే బాధ్యత మార్కెట్ కమిటీదేనన్నారు. రైతులు విశ్రాంతి తీసుకొనేందుకు ఎయిర్ కండీషనింగ్ సదుపాయం కలిగిన హాల్స్ అందులో పడకలు సిద్ధం చేశామని తెలిపారు. రైతుల సౌలభ్యం కోసం రెండు భోజన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో ఒక స్వీటు, హాటు, పప్పు, ఇగురు, వేపుడు, పచ్చడి, అప్పడాలు, సాంబార్, పెరుగు నిత్యం వడ్డిస్తామన్నారు. తొలి రోజున 1100 మంది భోజనం చేయడం సంతోషకరమని చెప్పారు. మిర్చియార్డు సెక్రెటరీ వినుకొండ ఆంజనేయులు మాట్లాడుతూ గత ఏడాది అల్పాహారం, భోజనం కలిపి ఒక్కో రైతుకు రూ.150 వరకు వెచ్చించారని చెప్పారు. ఈ సంవత్సరం తాము కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి రేటుని రూ. 132.65 పైసలకే ఒప్పించామన్నారు. దీనివలన ఒక్కో ప్లేటుపై రూ.17.35 పైసల ఖర్చు తగ్గించామన్నారు. సీజన్ ముగిసేనాటికి దాదాపుగా రూ. 25 లక్షల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో మిర్చియార్డు అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, నరేంద్ర, వివిధసంఘాల నేతలు పాల్గొన్నారు.

నేడు మాజీ మంత్రి వీరయ్య చౌదరి 31వ వర్ధంతి

- నిర్వహణకు నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాట్లు
- చింతలపూడిలోని స్మృతివనంలో నివాళులు
- వడ్లమూడి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం



మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి (ఫైల్)

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పాల రైతుల ఆరాధ్య దైవం, క్షీర విప్లవ సారథి, మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 31వ వర్ధంతి కార్యక్రమాలను శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ విస్తృత ఏర్పాట్లు చేసింది. పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో జన్మించిన వీరయ్య చౌదరి సర్పంచిగా రాజకీయ ప్రస్థానం సాగించి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా ఎన్టీఆర్ క్యాబినెట్లో పని చేశారు. వీరయ్య చౌదరి ఓవైపు రాజకీయ రంగంలో రాణిస్తూనే మరోవైపు రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర అవస్థలు పడుతున్న రైతాంగానికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు సంగం డెయిరీని వేదికగా చేసుకొని రైతులను పాడి పరిశ్రమ వైపు మళ్లించారు. పాడి పరిశ్రమ ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరేలా వీరయ్య చౌదరి చేసిన కృషి ఆయన్ను పాలవాళ్ల ధూళిపాళ్లగా మార్చివేసింది. పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పనిచేసి రాష్ట్ర వ్యాప్తంగా పాల సొసైటీలను ఏర్పాటు చేయించారు. వీరయ్య చౌదరి చేసిన కృషి ఫలితంగా సంగం డెయిరీ నేడు దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా పేరుగాంచింది. 1994 జనవరి 24న రోడ్డు ప్రమాదంలో వీరయ్య చౌదరి మృతి చెందారు. నేటికి 31 ఏళ్లు అయ్యాయి. ఆయన తదనంతరం ఆయన కుమారుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పొన్నూరు ఎమ్మెల్యేగా ఇప్పటికి ఆరు పర్యాయాలు గెలుపొందారు. సంగం డెయిరీ చైర్మన్‌గా ఎన్నికై దక్షిణ భారతదేశంలో ఆ సంస్థను నంబర్ వన్‌గా తీర్చిదిద్దారు. నేడు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం 7.15 గంటలకు చింతలపూడిలోని స్మృతి వనం వద్ద కుటుంబ సభ్యులు నివాళులర్పించనున్నారు. అనంతరం వరుస కార్యక్రమాలు పొన్నూరు - చేబ్రోలు మండలాల్లో నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. చేబ్రోలు మండలంలోని వడ్లమూడి గ్రామంలో వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి.

అమ్మాయిలే కావాలి

(5వ పేజీ తరువాయి)

దత్తత కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ల వివరాలు కూడా అందుబాటులో ఉంచితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కానీ గుంటూరు జిల్లాలో దత్తత అవకాశం ఉన్న పిల్లలు ముగ్గురు మాత్రమే ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వివిధ శిశు సంరక్షణ కేంద్రాల్లో, స్వచ్ఛంద సంస్థలు, అనాథ శరణాలయాల్లో అనేక మంది పిల్లలు ఉన్నారు. వీరితో పాటు గార్డియన్ సంరక్షణలో మరికొందరు పిల్లలు ఉన్నారు. వీరందరూ దత్తతకు అర్హులే. కానీ వీరిని గుర్తించి దత్తతకు కావాల్సిన ఏర్పాట్లు చేయడంలో అధికారులు శ్రద్ధ చూపడంలేదన్న విమర్శలున్నాయి. ఎక్కడైనా దొరికిన పిల్లల సమాచారం పోలీసులకు ఇస్తే వారిని మాత్రమే దత్తత ఇస్తున్నారు. మిగిలిన వారి గురించి పట్టించుకోవట్లేదని సమాచారం.

సుదీర్ఘంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ..

పిల్లల దత్తత తీసుకునే తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియే సుదీర్ఘంగా సాగుతుంది. పిల్లలు కావాలనుకునే వారు ముందుగా 'సీఏఆర్ఏ.ఎన్ఐసీ.ఇన్' అనే వెబ్‌సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇద్దరూ కలిసి దిగిన ఫొటో, పాన్ కార్డు, చిరునామా, ఆధార్, పెళ్లి, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, దీర్ఘకాలిక వ్యాధులు లేవని తెలిపే వైద్యుల సర్టిఫికెట్ వంటి పది రకాల పత్రాలను సదరు సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. వీటితో పాటు రూ.6 వేలు డీడీ తీయాలి. ఆ తర్వాత ఆయా వివరాలు సరైనవా కాదా, నమోదుచేసిన చిరునామాలోనే ఉంటున్నారా అని ఐసీడీఎస్ పీడీ, మెడికల్ అధికారి, చైల్డ్ అధికారులు, శిశుగృహ పర్యవేక్షకులతో కూడిన రిపోర్టుకమిటీ విచారణ చేపడుతుంది. వారు వివరాలు సరైనవి అని ధృవీకరించిన తర్వాతనే సదరు తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ అందుబాటులోకి వస్తుంది. ఈ రిజిస్ట్రేషన్‌కు మూడేళ్ల కాలపరిమితి ఉంటుంది. రిజిస్ట్రేషన్ నెంబరు ప్రకారం వీరి సంఖ్య వచ్చినపుడు వీరు చెప్పిన పిల్లలు అందుబాటులో ఉంటే అప్పుడు తల్లిదండ్రులకు చట్టప్రకారం దత్తత ఇస్తారు.

- దత్తత తర్వాత పిల్లల పరిస్థితిపై అధికారులు నిత్యం పర్యవేక్షిస్తారు. శారీరక హింసలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే దత్తత ప్రక్రియను రద్దు చేసి, పిల్లలను వెనక్కి తీసుకుని తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తారు.
- 2017కు ముందు ఏఏ జిల్లాలో పిల్లలు దొరికితే ఆ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులకు మాత్రమే దత్తత ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత ఏ రాష్ట్రం వారైనా పిల్లలను దత్తత తీసుకునే అవకాశాన్ని కేంద్రం కల్పించింది.

సమాచారం ఇవ్వండి..



జిల్లాలోవున్న అనాథ పిల్లలు, పోషణకు భారమైన పిల్లలు సమా చారాన్ని ఐసీడీఎస్ కార్యాలయంలో ఇవ్వండి. దత్తతకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎంత సమయం పడుతుంది అనే విషయాలపై చాలామందికి అవగాహన లేదు. అందుకే ప్రక్రియ ఆలస్యమవుతుంది. కొంతమంది ఈ రోజు దరఖాస్తు చేసుకుని రేపే పిల్లలు కావాలంటారు. కాస్త ఆలస్యమవ్వగానే ప్రత్యామ్నాయమార్గాలు ఎంచుకుంటారు. చట్టబద్ధంగా దత్తత సురక్షితం. భవిష్యత్తులో పిల్లలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేస్తాం.

- విజయలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్, గుంటూరు జిల్లా

ప్రోత్సాహకాలేవి?

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ విద్యార్థులకు జడ్పీ నుంచి అందాల్సిన ప్రోత్సాహకాల గురించి అధికారులు, పాలకవర్గం ఆలోచించడంలేదు.

దాతల సహకారంతో అల్పాహారం

విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేసేందుకు సాధారణ తరగతులే కాకుండా అదనపు సమయాల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు అటు సాధారణ తరగతులు, ఇటు ప్రత్యేక తరగతులతో విద్యార్థులు తీవ్రంగా అలసిపోతున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత వారికి ఎటువంటి అల్పాహారం అందదు. ఈ పరిస్థితుల్లో వీరికి అవసరమైన అల్పాహారాన్ని ఏటా జడ్పీ అందిస్తుంది. ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల ప్రణాళిక ప్రకారం జనవరి నుంచి ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. ఉదయం 8 నుంచి 9, సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. రోజంతా చదువు కోసమే కేటాయిస్తుండటంతో విద్యార్థులు మంచి ఆహారం లేక అలసిపోతున్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో పౌష్టికాహారం తరహాలో వేరుశనగ ఉండలు, చిక్కీలు, పెసలు, బఠానీలు, శనగల వంటివాటిని ఉడకబెట్టి అల్పాహారం కింద అందించేవారు. ఇందుకు గతంలో రోజుకు ఒక్కో విద్యార్థికి రూ.10 నుంచి రూ.15 వరకు వెచ్చించేవారు. ఇదంతా జనవరిలోనే మొదలు కావాలి. అయితే ఫిబ్రవరి సమీపిస్తున్నా ఇంతవరకు జడ్పీ నిధులే కేటాయించలేదు.

రెండు రోజుల్లో అందిస్తాం

విద్యాజ్యోతి మెటీరియల్ ప్రింటింగ్‌లో ఉంది. రెండు రోజుల్లో అందిస్తాం. విద్యార్థులకు అల్పాహారం త్వరలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. నిధులతో సంబంధం లేకుండా విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సకాలంలో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

- జ్యోతిబసు, జడ్పీ సీఈవో, గుంటూరు

హిమాలయ అగ్రిటెక్‌పై నిఘా

- విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సూర్య శ్రావణ్ కుమార్

గుంటూరు సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా పురుగు మందులు, బయో ఉత్పత్తులు రైతులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హిమాలయ అగ్రిటెక్‌పై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేసినట్లు గుంటూరు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ డి.సూర్యశ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయనమాట్లాడుతూ హిమాలయ అగ్రిటెక్‌పై వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో వినుకొండ సమీప ప్రాంతంలోని గ్రామంలో ప్రత్యేకంగా తనిఖీ చేపట్టినట్లు వివరించారు. అక్కడ గతంలో అదే సంస్థ పేరుతో వ్యాపారం చేసి పురుగు మందులు అమ్మినట్లు తేలిందని, ప్రస్తుతం అక్కడ ఏ విధమైన కార్యకలాపాలు జరగడం లేదని తెలిపారు. ఇదే సంస్థ పై గతంలో నకిలీ మందులు అమ్మారన్న ఆరోపణలపై వినుకొండలో కేసులు నమోదు అయినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తాజాగా ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో చేసిన తనిఖీలో పల్నాడు ప్రాంతంలో అమ్మకాలు జరపడం లేదని తేలిందన్నారు.

ఆరుగురు గంజాయి విక్రేతలు అరెస్టు

- 1250 గ్రాములు స్వాధీనం.. డీఎస్పీ మురళీకృష్ణ వెల్లడి

తాడేపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పరిధిలో గంజాయి తాగుతూ, విక్రయిస్తున్న ఆరుగురిని సీఐ కల్యాణ్‌రాజు అరెస్టు చేశారు. పోలీసు స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నార్త్ జోన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని కృష్ణా కెనాల్ రైల్వే జంక్షన్ సమీపంలో కొందరు యువకులు గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో తాడేపల్లి సీఐ కల్యాణ్‌రాజు సిబ్బందితో కలిసి నిఘా పెట్టి దాడి చేశారు. ఈ ఘటనలో నందు బండ్రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, ఓట్ల ప్రవీణ్, మేడా ఆనందరావు, షేక్ బాజి, షేక్ మహబూబ్ జానీ అనే ఆరుగులు యువకులను అదుపులోకి తీసుకోగా మహానాడుకు చెందిన మణికంఠ అనే యువకుడు పారిపోయాడని తెలిపారు. వీరి నుంచి 1 కేజీ 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

హాస్టల్ గదిలో విద్యార్థి ఆత్మహత్య

మంగళగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మంగళగిరిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళగిరి మండలం కురగల్లు గ్రామం పరిధిలోని అమృత విశ్వవిద్యాలయ పీఠం కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న కేకే నవదేవ్ (22) హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మంగళగిరి రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకట్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. సీసీ కెమెరాలను పరిశీలించి, ఆత్మహత్యకు ముందు నవదేవ్ రాసిన సూసైడ్ నోట్, నోటు పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

తెనాలిలో రెచ్చిపోయిన మరో రౌడీషీటర్

తెనాలి అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తెనాలి పట్టణంలో మరో రౌడీషీటర్ రెచ్చిపోయాడు. దుకాణదారునితో స్నేహంగా ఉంటూ మద్యం మత్తులో చెప్పిన మాట వినలేదని దౌర్జన్యం చేసి గాయపరిచాడు. టు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రకాశం రోడ్డులో బెల్లం టీ స్టాల్ ఎదురు సమోసా పాయింట్‌ను మల్లెపాడుకు చెందిన శ్రీరాంరాజు నడుపుకుంటున్నాడు. ఐతానగర్‌కు చెందిన రౌడీషీటర్ నూతలపాటి అరుణ్ తరచూ రాజు షాపు దగ్గరకు వస్తూ అతనికి స్నేహితుడు అయ్యాడు. గురువారం ఉదయం ఫోన్ చేసి గాంధీచౌక్‌లో దింపమని కోరాడు. ద్విచక్ర వాహనంపై దించి వచ్చిన అతడిని మళ్లీ మధ్యాహ్నం తరువాత మద్యం దుకాణంలో ఉన్నాను, ద్విచక్ర వాహనం వేసుకుని రమ్మని ఫోన్ చేశాడు. పిల్లలను స్కూల్ నుంచి తీసుకు రావాలని, రావడం కుదరదని శ్రీరాంరాజు చెప్పాడు. దీంతో రౌడీషీటర్ బెదిరించడంతో, చేసేది లేక అతని వద్దకు వెళ్లిన రాజును బండి తాళం తీసుకుని చెవిలో పొడిచాడు. తరువాత బైక్‌పై ఎక్కి రజక చెరువు వద్ద దిగి ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. దీంతో భయపడ్డ రాజు అతని సోదరుని సాయంతో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. టు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.10
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	145,154,165
చికెన్ విత్ స్కిన్	280.00
చికెన్ స్కిన్ లెస్	290.00

గుంటూరు సిటీ వార్తలు

● గుంటూరు తూర్పు ● పశ్చిమ



కేక్ కట్ చేస్తున్న మన్నవ మోహనకృష్ణ

'హోప్ ఆఫ్ ఏపీ లోకేశ్'

● ప్లకార్డులతో టీడీపీ శ్రేణుల నినాదాలు..
● ఘనంగా మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు
● పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు

గుంటూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): 'హోప్ ఆఫ్ ఏపీ లోకేశ్ బాబు' అంటూ టీడీపీ శ్రేణులు ప్లకార్డులు చేతబట్టి గురువారం గుంటూరు నగరంలో చేపట్టిన ర్యాలీలో నినదించారు. మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వికాస్ నగర్ నుంచి లాడ్జి సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనేత నారా లోకేశ్ యువగళం ద్వారా ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పుట్టించటమేకాక జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా రాకుండా చేశారన్నారు. ఐటీ, విద్యాశాఖా మంత్రిగా ఆయా రంగాల్లో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతూ యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారన్నారు. కనపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అవినీతి, అరాచకాలపై రాజీ లేని పోరాటం చేయటమేకాక, రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఉక్కు పాదంతో అణిచివేసి, అంబేద్కర్ రాజ్యాంగాన్ని తిరిగి అమలు చేస్తున్నందుకు గుర్తుగా లోకేశ్ పుట్టినరోజు వేడుకలను అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించామన్నారు. రాబోయే రోజుల్లో లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకుంటారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు పిల్లి మాణిక్యరావు, డేగల ప్రభాకర్, నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి, కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరామప్రసాద్, యల్లావుల అశోక్, నుకవరపు బాలాజి, కొమ్మినేని కోటేశ్వరావు, ముప్పవరపు భారతి నాయకులు మద్దిరాల మ్యానీ, అడకా శ్రీనివాసరావు,గోళ్ళ ప్రభాకర్, దాసరి రమణ, బెల్లంకొండ సురేష్‌పఠాన్ అస్మతుల్లా, కామినేని చంద్ర, గౌసు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నసీర్, డేగల ప్రభాకర్

అంబరాన్ని అంటిన తమ్ముళ్ల సంబరాలు

● కేక్ కటింగులు, అన్నదానాలతో సందడే సందడి

గుంటూరు, (ఆంధ్రజ్యోతి): నారా లోకేశ్ జన్మదిన వేడుకల్లో తెలుగు తమ్ముళ్ల సందడి చేశారు. ప్రతి వీధిలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచి సందడి చేశారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మొదలు క్రిందిస్థాయి కార్యకర్త వరకూ అందరూ లోకేశ్ జన్మదిన వేడుకల్లో మునిగి తేలారు.



కేక్ కట్ చేస్తున్న కోవెలమూడి నాని

టీడీపీ గుంటూరు జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ హాజరై కేక్ కట్ చేసి యువనేత లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్‌రెడ్డి అరాచక పాలనలో అక్రమ కేసులు, నిర్బంధంలో కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడు లోకేశ్ అని శ్రావణ్‌కుమార్ కొనియాడారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నారాలోకేశ్ ప్రస్తుత రాజకీయాల్లో యువతకు ఐకాన్‌గా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో భీమినేని వందనాదేవి, మానుకొండ శివప్రసాద్, కంచర్ల శివరామయ్య మహాలక్ష్మి, రావిపాటి సాయికృష్ణ, మననవ వంశీకృష్ణ, యల్లావుల అశోక్ యాదవ్, దామచర్ల శ్రీనివాసరావు, వేములకొండ శ్రీనివాస్, బొబ్బిలి రామారావు పాల్గొన్నారు.



కేక్ తినిపిస్తున్న తాళ్ల వెంకటేశ్ యాదవ్

గుంటూరు పశ్చిమ కార్యాలయంలో ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, టీడీపీ నేతలకు కనపర్తి శ్రీనివాసరావు, మ్యానీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి తమిళనాడులోని అరుణాచల క్షేత్రంలో లోకేశ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గళ్లా మాధవి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి సంక్షేమ నిధి ఏర్పాటుచేసిన ముందుచూపున్న నాయకుడు యువనేత లోకేశ్ అని కొనియాడారు. కార్యక్రమంలో కసుకుర్తి హనుమంతరావు, అబ్దుల్ రహీం, కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరామ్‌ప్రసాద్ తదితరుల పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న తాడిశెట్టి మురళీమోహన్, కార్పొరేటర్లు శ్రీవల్లి, స్మిత తదితరులు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ కేక్ కట్ చేసి యువనేతకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు, రాష్ట్ర బాగోగులకు ఆశాకిరణం యువనేత లోకేశ్ అని కొనియాడారు. కార్యక్రమంలో పేదలకు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, కార్పొరేటర్ యల్లావుల అశోక్, డిప్యూటీ మేయర్ గౌస్, జే. శ్రీనివాస్; ఖుద్దుస్, గణేశ్, వాణి, రబ్బాని, గాలి సతీశ్, హఫీజ్, ఏడుకొండలు పాల్గొన్నారు.

కోవెలమూడి నాని ఆధ్వర్యంలో..

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ జోన్- 5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో కేక్ కట్‌చేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో ..

గుంటూరులో ఆంధ్రప్రైమ్ ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఐడీసీ) చైర్మన్ డేగల ప్రభాకర్, ఎమ్మెల్యే నసీర్‌తో కలిసి ప్రారంభించారు. 150మంది రక్తదానం చేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి లోకేశ్ చూపుతున్న చొరవ హర్షనీయమన్నారు. కార్యక్రమంలో వైద్యులు అన్వేష్, రాజశేఖర్, డిప్యూటీ మేయర్ సజీల, మేళం సైదయ్య, యర్రగోపు నాగేశ్వరరావు, సౌపాటి రత్నం, కె.అనిల్ పాల్గొన్నారు.

మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) చైర్మన్ మన్నవ మోహనకృష్ణ కేక్ కట్ చేసి మోహనకృష్ణ లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. యువనేత లోకేశ్ రాజకీయ ప్రస్థానంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు, లోకేశ్ అభిమానులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్నంగా..

తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నవభారత్ నగర్‌లో లోకేశ్ కటౌట్‌కు పూలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో రాయపాటి అమృతరావు, ధర్మతేజ, కళాశాల విద్యార్థి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో అంధుల వసతి గృహంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వారికి అల్పాహారం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు ఫిరోజ్, గుత్తికొండ కిరణ్, విజయ్ కాంత్, మన్నెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

● టీడీపీ రాష్ట్ర నేత తాళ్ల వెంకటేశ్ యాదవ్ 42 కిలోల కేక్ కట్ చేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారను. కార్యక్రమంలో బైరి కల్యాణ్, బండారు ప్రసాద్, మద్దుల వెంకట్, పవన్, షేక్ బాబు పాల్గొన్నారు.

● టీడీపీ బీసి విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ నెహ్రూనగర్ బుచ్చయ్యతోటలోని నగర పాలక మున్సిపల్ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలు పంపిణీ చేశారు. తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి వాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్ కేక్ కట్ చేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



విద్యార్థినికి పుస్తకాలు అందిస్తున్న కోవెలమూడి రవీంద్ర, రుస్తుంబాబు తదితరులు



జడ్పీలో కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, డాక్టర్ సురేష్ కుమార్, సీఈఓ జ్యోతిబసు

● నగర మాజీ డిప్యూటీ మేయర్, టీడీపీ నేత తాడిశెట్టి మురళీమోహన్ ఆధ్వర్యంలో పట్టాభిపురంలోని కార్యాలయంలో పలువురు టీడీపీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ల సమక్షంలో తాడిశెట్టి మురళీ 42 కిలోల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లిబోయిన శ్రీవల్లి, బొద్దుపల్లి స్మితపద్మజా, మాజీ కార్పొరేటర్ సంబరాసు వాసు, కొండెబోయిన శ్రీను, అన్నంరాజు సాయిరామ్, మిన్నకూరి శంకర్‌యాదవ్, చింతా సుబ్బారావు, నాయుడుపేట బాజీ, కోటి, అంజయ్య, రోశయ్య, పరసా కోటేశ్వరరావు, పప్పుల రవి, దొడ్డి బ్రదర్స్ తదితరులున్నారు.

● గుంటూరు 23(ఆంధ్రజ్యోతి): 39వ డివిజన్‌లోని పలకలూరు రోడ్డులో గల రామిశెట్టి రామారావు మునిసిపల్ హైస్కూల్లో కోవెలమూడి రవీంద్ర కేక్ కట్ చేసి, విద్యార్థులకు మిఠాయిలు, నోట్‌పుస్తకాలు పంచారు. కార్యక్రమంలో పార్టీ నేతలు రుస్తుంబాబు, కసుకుర్తి హనుమంతరావు, పాల్గొన్నారు.

● గుంటూరు సిటీ, (ఆంధ్రజ్యోతి): మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు జడ్పీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ దంపతులు కేకు కట్ చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణకు యువత కృషి చేయాలి



● ప్రాంతీయ కమిషనర్ నజీనా బేగం

గుంటూరు(విద్య), జనవరి 23(ఆంధ్రజ్యోతి): కాలుష్య నియంత్రణకు యువత తమవంతు కృషి చేయాలనీ, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేసే టెక్నాలజీ మరింత ఉపయోగపడేలా చూడాలని కాలుష్య నియంత్ర మండలి ప్రాంతీయ అధికారి ఎండీ నజీనా బేగం విజ్ఞప్తి చేశారు. చోడవరంలోని ఆర్అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడారు. కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్, కె.మద్దినేని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ ఆర్ అండ్ డి డైరెక్టర్ కె.రవీంద్ర, కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగ ఇన్‌చార్జ్ విభాగాధిపతి డా.కె. రమేష్ చంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వాకింగ్ ఎంతో ముఖ్యం

● ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

గుంటూరు కార్పొరేషన్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ వాకింగ్.. ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం స్థానిక నల్లచెరువులో రూ.40లక్షలతో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్, లారీ స్టాండ్ వద్ద రూ.28 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌కు ప్రస్తుతం రిటెయినింగ్ వాల్, మరుగుదొడ్లు, లైటింగ్ వంటి సౌకర్యాలను కల్పిస్తున్నామని, ఇవి 15 రోజుల్లో పూర్తవుతాయన్నారు. చెరువులో నీరు పూర్తిగా ఎండిపోయాక ట్రాక్ అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి, మాలకొండయ్య, మాజీ కార్పొరేటర్ ఈర్ల గురవయ్య, చల్లా ప్రసాద్, చౌదరి శీను, వేముల శ్రీనివాస్, రవి, కిరణ్, టీడీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో భారీ కుంభకోణం

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు



మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరావు, పాల్గొన్న జంగాల అజయ్‌కుమార్ తదితరులు

గుంటూరు(తూర్పు), జనవరి 23(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో పేదల ఇంటి స్థలాల్లో భారీ కుంభకోణం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. కొత్తపేటలో గురువారం సీపీఐ జిల్లా సమితి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనైనా హామీల మేరకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇంటినిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని కోరారు. పార్టీ ఆవిర్భవించి జాతీయ ఉద్యమంలో పాల్గొని వంద ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు జగత్ సింగ్ దలేవాల్‌కు మద్దతుగా ఈ నెల 25, 26 తేదీల్లో జరిగే నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మేడా హనుమంతురావు, కోటా మాల్యాద్రి, వెలుగూరి రాధాకృష్ణమూర్తి, పుప్పాల సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధిగా శిరస్త్రాణం, సీట్‌బెల్ట్ ధరించాలి

● ఆర్టీవో సత్యనారాయణ ప్రసాదు



మాట్లాడుతున్న సత్యనారాయణ ప్రసాదు, పాల్గొన్న వాహనదారులు

గుంటూరు (తూర్పు), జనవరి 23(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనదారులు విధిగా శిరస్త్రాణం, సీట్‌బెల్ట్ ధరించాలని ఆర్టీవో సత్యనారాయణ ప్రసాదు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జేకేసీ రోడ్డులోని రవాణ శాఖ కార్యాలయంలో వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. ద్విచక్ర వాహనంలో ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని అన్నారు. 18ఏళ్ల నిండిన వారు మాత్రమే లైసెన్స్ పొంది వాహనాన్ని నడపాలని అన్నారు. కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు సౌజన్య, సంధ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి: ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

గుంటూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ప్రతిభగల పేద విద్యార్థులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యద్దనపల్లి బాలరాజు ఆధ్వర్యంలో గురువారం నల్లచెరువు మదర్సాలోని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించారు. మెరుగైన సమాజ ఆవిష్కరణకు అందరూ విద్యావంతులు అవడం ఒక్కటే ఏకైక మార్గమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కార్యక్రమంలో నల్లచెరువు మదర్సా నిర్వాహకులు ముఫ్తీ బాసిత్, ముఫ్తీ మన్సూర్, ఆదం షఫి, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు షేక్ రోషన్, పాపతోటి అంబేద్కర్ తదితరులున్నారు.

పైప్‌లైన్ మరమ్మతులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు



3 వంతెనల వద్ద పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): నగరంలోని 3 వంతెనల వద్ద 700ఎంఎం డయా పీఐ పైప్‌లైన్ మరమ్మతులను నిర్దేశిత గడువుకి ముందే పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఆయన అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పనులకు రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈఈ కళ్యాణరావు, ఏఈ మధు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు

గుంటూరు నగరంలో ఇంటింటి చెత్త సేకరణ, ఖాళీ స్థల యజమానులకు నోటీసులు జారీచేయడంలో శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండేవారిపై కఠినచర్యలు తప్పవని కమిషనర్ శ్రీనివాసులు స్పష్టంచేశారు. కమిషనర్ శ్రీరామ్‌నగర్, ఎన్జీఓ కాలనీ, ఏటీ అగ్రహా రం, సాయినగర్, దుర్గానగర్, కేవీపీకాలనీ, కావేరి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి, పారిశు ధ్యం, అభివద్ధి పనులను పరిశీలించి, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. అశుభ్రంగా ఉన్న ఖాళీస్థలాల యజమానులను గుర్తించి, స్పందించని స్థలాల్లో జీఎంసీ బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఇళ్లముందుకు చెత్త సేకరణకు ప్రజారోగ్య కార్మికులు రాకుంటే జీఎంసీ కాల్ సెంటర్ 0863-2345103కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. పర్యటనలో డీఈఈ మధుసూదన్, ఏసీపీ వెంకటేశ్వరరావు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రాధాన్యక్రమంలో సమస్యల పరిష్కారం

నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించే గ్రీవెన్స్‌కు అందే ఫిర్యాదులు, అర్జీలను అధిక ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్మికుల ప్రత్యేక గ్రీవెన్స్‌ని కమిషనర్ చాంబర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సీఎంఒహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, విభాగ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

12వ పీఆర్‌సీ కమిషన్ సత్వరం వేయాలి

● జేసీ భార్గవతేజకు యూటీఎఫ్ విజ్ఞప్తి

గుంటూరు(విద్య) జనవరి 23(ఆంధ్రజ్యోతి): 12వ పీఆర్‌సీ కమిటీని నియమించి ఐఆర్ 30శాతం ఇవ్వాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం కళాధర్ విజ్ఞప్తి చేశారు ఈ మేరకు జేసీ భార్గవతేజకు గురువారం వినతిపత్రం అందజేశారు. యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ 11 పీఆర్సీ బకాయిలు, డీఏ, సరెండర్ లీవ్ బకాయిలు, సీపీఎస్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్, ఏపీజీఎల్ఐ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం హనుమంతరావు, జిల్లా కార్యదర్శులు సీహెచ్ ఆదినారాయణ, ఎం గోవిందు, బీ ప్రసాదుపాల్గొన్నారు.

శేషమాంబకు తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం

శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పొయిట్రీ అకాడమీ సంయుక్తంగా అందించే తెలుగు కీర్తి జాతీయప్రతిభా అవార్డును గుంటూరు నగరానికి చెందిన చందూరు శేషమాంబ అందుకున్నారు. శేషమాంబ తెలుగుభాష, సంస్కృతి అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని గుర్తించి పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈనెల 21న విజయవాడలోని కౌతా పూర్ణానంద కళావేదికపై పురస్కార ప్రదానం చేశారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, లలిత, పార్థసారధి పాల్గొన్నారు.

ఏసీ కళాశాలలో నాక్ బృందం సందర్శన

గుంటూరు విద్య, జనవరి 23(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏసీ కళాశాలను నాక్ బృందం సందర్శించింది. ఈనెల 22, 23 తేదీల్లో జరిగిన కార్యక్రమంలో వివిధ విభాగాలను సభ్యులు పరిశీలించి నివేదిక తయారుచేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజస్, ఐక్యు ఏసీ సమన్వయకర్త డాక్టర్ వినయతేజ వివిధ అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ కేఎఫ్ పరదేశిబాబు, ట్రెజరర్ కె.మోజస్ ఆర్నాల్డ్, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎజ్రా విజయ్ శేఖర్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ప్రీతం ప్రకాష్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ ఎంఎస్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గ్రాంట్లు విడుదల చేయడం హర్షణీయం

గుంటూరు (విద్య) జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్కూల్ కాంప్లెక్స్ నిధులు విడుదల చేయడం పట్ల నోబుల్ టీచర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నడిపినేని వెంకట్రావు, బొనిగల హైమారావు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధుల విడుదలపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

మాదకద్రవ్యాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

స్టెప్ మేనేజర్ రాధిక



సమావేశంలో మాట్లాడుతున్న స్టెప్ మేనేజర్ రాధిక

గుంటూరు(విద్య), 23 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని వారిలో చైతన్యం తెచ్చేలా కృషి చేయాలని యువజన సంక్షేమ శాఖ మేనేజర్ బీ రాధిక సూచించారు గురువారం పాత గుంటూరులోని యాదవ ఉన్నత పాఠశాలలో లోకేశ్ జన్మదినం సందర్భంగా మాదకద్రవ్యాల నష్టాలపై ఏర్పాటుచేసిన చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. మాదకద్రవ్యాలకు యువత బానిసలు అయితే సమాజానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్వీ జగదీష్‌కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌యూఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, పాలేటి జగదీష్‌బాబు, గౌరవ అధ్యక్షులు కే ఫణిదత్తు, ఆనంద్‌బాబు, వేస్కు షరీఫ్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలి

గుంటూరు(తూర్పు), జనవరి 23(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ విభాగంలో పనిచేసే వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే లలిత అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక లాడ్జి సెంటర్లోని స్త్రీ, శిశు సంక్షేమ కార్యాలయంలో ఆ శాఖ కమిషనర్ ఎం వేణుగోపాలరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం లలిత మాట్లాడుతూ ప్రతినెలా గ్యాస్‌బిల్లులు, సెంటర్ అద్దెలు, విద్యుత్, మెనూ చార్జీలను చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరిస్తామని వేణుగోపాలరెడ్డి హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మేడా హనుమంతరావు, స్వరూపరాణి, విజయ దుర్గా తదితరులు ఉన్నారు.

కుక్కల కు.ని.లో అవకతవకలు జరిగితే కఠినచర్యలు

● మేయర్ కావాటి మనోహర్

ఎఫెక్ట్

గుంటూరు సిటీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న కుక్కల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మేయర్ కావాటి మనోహర్ హెచ్చరించారు. 'కుక్కల కుటుంబ నియంత్రణలో కాసుల కక్కుర్తి' అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. నగరంలోని డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న ఏబీసీ(యానిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్‌ను ఆయన గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని అన్ని గదులను మేయర్ పరిశీలించారు. 270 కుక్కలు ఉండేందుకు అక్కడ వసతి ఉన్నట్లు పశువైద్యులు మేయర్‌కు వివరించారు. కుక్కలకు ఆపరేషన్ చేయడానికి ముందు, చేసిన తర్వాత తీసుకునే చర్యలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆర్గాన్ కౌంట్ చేసే సమయంలో జంతు సంరక్షణ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నవారిని కూడా కమిటీలో ఉండేలా చూడాలని సూచించారు. జంతు ప్రేమికుడు జాగు సురేష్‌కు ఆర్గాన్ కౌంట్ కమిటీలో చోటు కల్పించాలని అధికారులను ఆదేశించారు.



ఏబీసీ కేంద్రంలో జంతు సంరక్షణ సమితి సభ్యుడు జాగు సురేష్‌తో మాట్లాడుతున్న మేయర్ మనోహర్

ఉత్కంఠభరితంగా క్రికెట్ పోటీలు

గుంటూరు(విద్య) జనవరి 23(ఆంధ్రజ్యోతి): స్థానిక గోరంట్లలోని భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో జేఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో భాష్యం ప్రీమియర్ లీగ్ సెంట్రల్ లెవల్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ - బీపీఎల్ 2024-25లో భాగంగా జరుగుతున్న క్రికెట్ పోటీలు గురువారం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఉదయం క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో నరసరావుపేట నింజాస్ జట్టుతో గుంటూరు జెయింట్స్-3 జట్టు తలపడగా నింజాస్ జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం వైజాగ్ వెలాసిటీ-3 జట్టుతో గుంటూరు గ్లాడియేటర్స్-1 జట్టు తలపడగా వెలాసిటీ-3 జట్టు విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు చైర్మన్ భాష్యం రామకృష్ణ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్‌చైర్మన్ భాష్యం హనుమంతరావు, విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న భాష్యం రామకృష్ణ









వినూత్నంగా.. సుందరంగా

బయట ఎన్ని ఒత్తిళ్లు ఎదుర్కొన్నా ఇంటికి రాగానే ప్రశాంత వాతావరణం ఉండాలని అందరూ కోరుకుంటారు. అందుకు తగ్గట్లుగానే ఇంటి వాతావరణం ఉండేలా ఒక్కొక్కరూ ఒక్కోలా అలంకరించుకుంటారు. గుంటూరు ఏటీఅగ్రహారం పాతిమానగర్‌కి చెందిన ఓ వ్యక్తి తన ఇంటిని వినూత్నంగా ముస్తాబు చేశారు. ఇల్లు చూడటానికి అమెరికాలోని వైట్‌హౌస్‌ను తలపిస్తూ ఉండగా, దాని ముంగిట పచ్చని పూల మొక్కలు, అందమైన కుండీలతో చూడముచ్చటగా అలంకరించారు. రైతు సాగు బడితో పొలానికి పచ్చని చీరలు కడితే ఈ ఇంటి యజమాని తీరుబడితో మొక్కలు నాటి ఇంటికి ఇలా పచ్చని రంగేసినట్లు చేసి అందరి ప్రశంసలు పొందుతున్నారు.

- గుంటూరు (ఆంధ్రజ్యోతి)

మంగళగిరి ప్రీమియర్ లీగ్
విజేత గుంటూరు

- ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్
- ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు జట్టు
- బహుమతులు అందజేసిన అంబటి రాయుడు

మంగళగిరి సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్-3 పోటీల్లో గుంటూరు జిల్లా జట్టు విజేతగా నిలిచింది. గుంటూరు-నెల్లూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోరులో గుంటూరు జిల్లా జట్టు 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచిన గుంటూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. నెల్లూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 160 పరుగులు చేసి ఆలౌటయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు 18.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసి ఘనవిజయం సాధించింది. 48 పరుగులు చేసి, 5 వికెట్లు తీసిన మహిప్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. తృతీయ స్థానం కోసం కడప-విజయనగరం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప జట్టు విజయం సాధించింది. 23 బంతుల్లో 50 పరుగులు చేసిన ధృవకుమార్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కింద బోగి వినోద్, కనికళ్ల చిరంజీవి సహకారంతో రూ.పదేసి వేల చొప్పున అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన కే.మహిప్ కుమార్‌కు బత్తుల హరిదాస్ రూ.50 వేలు, బెస్ట్ బ్యాటర్ ఎం.వాసుదేవరాజుకు కాసరనేని జస్వంత్ రూ.25 వేలు, బెస్ట్ బౌలర్ గిరీష్‌కు తాడిపత్రి అజయ్‌కుమార్ రూ.25 వేలు, మ్యాన్ ఆఫ్ ది కీపర్‌గా నిలిచిన సోహాన్ వర్మకు మాత్రపు జెస్సీరాజ్ రూ.15 వేల చొప్పున నగదు బహుమతులను అందజేశారు. టోర్నీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి మంత్రి నారా లోకేశ్ సహకారంతో టీషర్టులు, ప్యాంట్లు అందజేశారు.

లోకేశ్ చర్యలు భేష్ : అంబటి రాయుడు

మంగళగిరి నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి లోకేశ్ చూపుతున్న చొరవ అభినందనీయమని భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. ఎంపీఎల్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రి లోకేశ్ ఎంతో ఖర్చుతో కూడిన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా టోర్నీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే క్రీడాకారులకు మెరుగైన వసతులు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఏపీ నుంచే ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఆడనున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, అపెక్స్ కమిటీ కౌన్సిల్ మెంబర్ దంతుగౌరు విష్ణుతేజ్, సేల్ కంపెనీ అధినేత రాఖి గిల్, సక్కు గ్రూపు అధినేత ధర్మతేజ, ఉషోదయ సంస్థ అధినేత యుగంధర్, ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ ధర్మకర్తమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.



రన్నరప్‌గా నిలిచిన నెల్లూరు జిల్లా జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న అంబటి రాయుడు

- పిన్నెల్లికి ప్రధాన అనుచరుడిగా యథేచ్ఛగా నేరాలు
- హత్య, హత్యాయత్నం, రాజకీయ దాడులు.. మొత్తం 15 కేసులు

నరహంతకుడు మన్నయ్యపై పీడీ యాక్టు

నరసరావుపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడిగా హత్య, హత్యాయత్నం, రాజకీయ దాడులతో చెలరేగిపోయిన కరుడుగట్టిన నేరస్థుడైన దుర్గి మండలం జంగమేశ్వరపాడుకు చెందిన ఊరబండి మన్నయ్యపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపింది. మన్నయ్యపై పీడీ యాక్టు నమోదు చేసినట్లు ఎస్పీ కంచి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. 2010 నుంచి 2024 ఎన్నికల వరకు అప్రతిహతంగా నేరాలను సాగించాడు. గత ఎన్నికల సందర్భంగా టీడీపీ వ్యక్తులపై దాడులకు తెగబడ్డాడు. మన్నయ్యపై మొత్తం 15 కేసులు ఉన్నాయి. పిన్నెల్లి అండదండలతో దుర్గి మండలాన్ని మన్నయ్య శాసించాడు. దుర్గి మండలం జంగమేశ్వరపాడుకు చెందిన మన్నయ్య ఆదే గ్రామానికి చెందిన టీడీపీ నేత జల్లయ్యతో రాజీ పడినట్లుగా నమ్మించి దాడులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో జల్లయ్య హత్యకు గురయ్యాడు. ఎన్నికల సందర్భంగా పాల్వాయిగేటు, కారంపూడి, మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీల్లో జరిగిన దాడుల్లో మన్నయ్య కీలకంగా వ్యవహరించాడు. ఎన్నికల ఘటనల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డితో కలసి పరారయ్యాడు. ఇటీవల మాచర్ల కోర్టులో లొంగిపోయాడు. గురజాల సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్నాడు. ఇక్కడ కూడా సెల్ ఫోన్ వినియోగిస్తు తనిఖీల్లో దొరికాడు. జైలులో కొందరు అతడికి సహకరించారన్న ఆరోపణలున్నాయి. జైళ్ల శాఖ డీఐజీ తనిఖీల్లో మన్నయ్య అక్రమాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో గురజాల జైలు నుంచి నెల్లూరు జైలుకు గత శనివారం తరలించారు. ఈ క్రమంలో ఎన్నో నేరాలకు పాల్పడిన మన్నయ్యపై పీడీ యాక్టు నమోదు జిల్లాలో సంచలనం కలిగించింది. జల్లయ్య హత్య కేసుతో పాటు దుర్గి పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు, కారంపూడిలో ఎన్నికల సందర్భంగా సీఐ, టీడీపీ వర్గీయులపై దాడి, టీడీపీ కార్యాలయం ధ్వంసం సంఘటనల్లో మన్నయ్యది ప్రధాన పాత్ర. మన్నయ్యపై 302 సెక్షన్ కింద కారంపూడి స్టేషన్‌లో కేసు నమోదైంది. దుర్గి పోలీసు స్టేషన్‌లో దాదాపు ఎనిమిది, మాచర్ల పట్టణ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. మన్నయ్య లాంటి నేరగాళ్లను అణిచివేస్తామన్నారు.



మన్నయ్య



రక్తదాన శిబిరాన్ని సందర్శించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి ఆలపాటి రాజా తదితరులు

కోటికి పైగా టీడీపీ సభ్యత్వాలు
లోకేశ్ జన్మదిన కానుక

- టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివారావు

తుళ్లూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి) కోటికి పైగా టీడీపీ సభ్యత్వాల నమోదు జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ జన్మదిన కానుకని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం నేలపాడు హైకోర్టు దగ్గర్లో రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని పల్లా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, టీడీపీ రాష్ట్ర నాయకుడు గొట్టిపాటి రామకృష్ణ సందర్శించారు. ఎన్టీఆర్ విగ్రహ నికి పూలదండలు వేసి నివాళి అర్పించిన అనంతరం లోకేశ్ జన్మదిన కేక్‌ను వారు కత్తిరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సంక్షేమం అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ మూడవ సంవత్సరం లోకేశ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రజా సేవే పరమావధిగా పని చేస్తున్న ఏకైకపార్టీ తెలుగుదేశం పార్టీ అని పల్లా పేర్కొన్నారు. లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని ప్రచారం సాగటంపై ఆయనను అడగగా దానికి అధిష్టానం ఫుల్‌స్టాప్ పెట్టిందన్నారు. ఎవరూ దాని మీద కామెంటు చేయటానికి వీల్లేదన్నారు. అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమన్నారు. రమేష్ హాస్పటల్స్ వారి సహకారంతో న్యాయవాదులు పారా కిషోర్, దాసరి రవీంద్ర కృషితో జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, రైతు ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు, తుళ్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, స్థానిక టీడీపీ నాయకులు కాటా అప్పారావు, జొన్నలగడ్డ కిరణ్ బెల్లంకొండ నరసింహారావు, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్, మూల్పూరి శ్రీనివాసరావు, కొమ్మినేని కోటేశ్వరావు, చిలుకూరి వెంకటరెడ్డి, సాహెబ్ జాన్, మాబు సుభాని, తరగోపుల సాంబశివరావు, పాలకాయల గోపాల్రావు, పోతురాజు శ్రీనివాసరావు, కారుమంచి నరేంద్ర, టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రెసిడెంట్ పోసాని వెంకటేశర్లు , అడ్వకేట్ జనరల్ దమ్మాల పాటి శ్రీనివాస్, పీపీ ఎం. లక్ష్మీనారాయణ, సభ్యులు ఎం.మోహన్ రావు, పలువురు హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

రెవెన్యూ, పోలీసు అధికారులకు ఈసీ అవార్డులు

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 2024 ఎన్నికల సందర్భంగా ఉత్తమ విధానాలను అవలంబించిన పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులకు ఎన్నికల సంఘం అవార్డులు ప్రకటించింది. తాడేపల్లి తహసీల్దార్, ఏఈఆర్వో అయిన డీ సీతారామయ్య, మంగళగిరి నియోజకవర్గంలోని బీఎల్‌వోలు ఎం గణేష్, దేవరకొండ మాధవిలతకు ఈసీ అవార్డులకు ఎంపిక చేసింది. ఈ నెల 25వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. దీని దృష్ట్యా ఆయా అధికారులను కార్యక్రమానికి పంపించాలని చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్‌యాదవ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

వర్సిటీ వీసీల నియామక నిబంధనలు మార్చటం నిరంకుశం

గుంటూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల నియామకంపై గవర్నర్లకు పూర్తి అధికారం కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రాష్ట్రాల హక్కులకు పాతరవేయటమేనని అవగాహన సంస్థ ఖండిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో ఆక్షేపించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఊహించటానికి కూడా సాధ్యం కాని మార్పులను కేంద్ర ప్రభుత్వం తలపెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిల్లో ముఖ్యమైనది వైస్ చాన్సలర్ల నియామక నిబంధనలను పూర్తిగా మార్చటానికి ప్రతిపాదించటం ఒకటన్నారు. ఇప్పటివరకు ఉన్న రాష్ట్ర ప్రభుత్వపాత్రను పూర్తిగా తొలగించటంతో పాటు అన్ని అధికారాలను గవర్నర్లకు అప్పగించాలని పేర్కొనటంతో పాటు వైస్‌చాన్సలర్‌ల ఎంపికకు సంబంధించిన విద్యాపరమైన అర్హతలను సడలించటం జరుగుతుందన్నారు.

నేడు మిర్చి వ్యాపారస్థుల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ది గుంటూరు చిల్లీస్ కమీషన్ ఏజంట్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. లాలుపురం వై జంక్షన్ సమీపంలోని వీఆర్‌కే గార్డెన్స్‌లో నేటి ఉదయం 11.30 గంటల నుంచి పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు దాది నరేంద్రబాబు తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడిగా జంగా నర్సిరెడ్డి, కార్యదర్శిగా ముక్కాల విజయభాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా ఏ రవికుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారని, ఈ కార్యక్రమానికి వ్యాపారస్థులంతా హాజరు కావాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

త్రిఫ్ట్‌కు లిఫ్ట్!

- చేనేత కార్మికుల పొదుపునకు ప్రోత్సాహం
- డిపాజిట్‌కు రెండు రెట్లు అదనపు సాయం
- పథకాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ

సత్తెనపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించిన కూటమి ప్రభుత్వం కార్మికులకు ఊతమిచ్చే త్రిఫ్ట్ పథకాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేతన్నలు తమకు వచ్చే ఆదాయంలో ఎనిమిది శాతాన్ని డిపాజిట్ చేస్తే దానికి 16 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం కలుపుతుంది. 90 రోజుల్లో ఆ మొత్తం చేనేత కార్మికులకు అందుతుంది. నేతన్నల పొదుపును ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని గత ప్రభుత్వం విస్మరించింది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నేతన్నల సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టింది. త్రిఫ్ట్ పథకం 2014 నుంచి 2019 వరకు అమలైంది. ప్రతి చేనేత సహకార సంఘంలో ఈ పథకంలో వంద మంది వరకు నమోదయ్యారు. ఆర్థికంగా లబ్ధి పొందారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని నిలిపి వేసింది. చేనేత సొసైటీలకు ఎన్నికలు పూర్తయ్యాక లబ్ధిదారుల ఎంపిక సైతం ప్రారంభం కానుంది. చేనేత సొసైటీల ఎన్నికల నిర్వాహణకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. వివిధ కారణాలతో జాప్యం జరుగుతుంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో 25 సహకార సంఘాల పరిధిలో నాలుగు వేల మంది సభ్యులు ఉన్నారు. ఇప్పుడు 12 సంఘాలే కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో రెండు వేల కుటుంబాలు మాత్రమే మగ్గాలపై పని చేస్తున్నట్లు సమాచారం. గత ఐదు సంవత్సరాల్లో పరిణామాలు కూడా చేనేత వృత్తిదారులు తగ్గటానికి ఒక కారణంగా కన్పిస్తుంది. ప్రధానంగా పట్టు, నూలు వంటి ముడి సరుకులపై కేంద్ర ప్రభుత్వం రాయితీ ఎత్తి వేసింది. నూలు, రంగులు, రసాయనాలపై కేంద్ర ప్రభుత్వం 18 శాతం జీఎస్టీని విధించింది. అటు వైసీపీ హయాంలో చేనేత హస్తం అన్న పథకం తప్పించి సహకార సంఘాలకు ఎటువంటి సాయం చేయలేదు. ఆప్కో బకాయిలు కూడా చెల్లించలేదు. గతంలో ప్రభుత్వాలు రాయితీపై బ్యాంక్ రుణాలు ఇచ్చేవి. మగ్గాలు ఇతరత్రా పరికరాలు అందించేవి. చేనేత కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు ఇచ్చేవి. కూటమి ప్రభుత్వం కూడా చేనేత సహకార సంఘాలకు జవసత్వాలు నింపాలని భావిస్తుంది. గతంలో మాదిరిగా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. తద్వారా సొసైటీల్లో సభ్యులు క్రియాశీలకమవుతారని అంచనా వేస్తుంది. తరువాత త్రిఫ్ట్ పథకం అమలు చేస్తే లబ్ధిదారులు పెరుగుతారని అభిప్రాయ పడుతుంది.





చేనేత కార్మికులు

చేనేత శాల ఏర్పాటుకు నిర్ణయం

మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో చేనేత కార్మికులు అధికం. లోకేశ్ చొరవతో అక్కడ చేనేత శాల ఏర్పాటు చేశారు. అటువంటి చేనేతశాలను పల్నాడు జిల్లాలో కూడా ఏర్పాటు చేస్తారని తెలుస్తుంది. ఇంటి వద్ద మగ్గం ఏర్పాటు చేసుకోలేక పోయిన వారికి చేనేతశాలలో ఉపాధి లభిస్తుంది. చేనేత శాలలో మగ్గాలపై అనుభవం ఉండి సొసైటీల్లో సభ్యత్వం కలిగిన వారందరికీ ఉపాధి కల్పిస్తారు. చేనేత కుటుంబాల్లో టైలరింగ్ చేసే వారికి వస్త్రాల కుట్టుపని అప్పగిస్తారు. అవగాహన లేకపోతే నైపుణ్య కేంద్రం ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తారు.

కెమికల్ వేస్ట్ వ్యాపారం పేరుతో.. రూ.15 కోట్ల డిపాజిట్లు వసూళ్ళు

- నిందితుడి అరెస్టు

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : తనకున్న దురలవాట్లకు తోడు ఈజీ మనీకి అలవాటు పడి కెమికల్ వేస్ట్ వ్యాపారం అంటూ కోట్లు వసూల్ చేసి మోసం చేసిన యువకుడిని అరండల్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ డీఎస్పీ అరవింద్ నిందితుడు అనిల్ కుమార్‌ను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే...గుంటూరు నగరంలోని రాజీవ్‌గాంధీనగర్ 3వ లైనుకు చెందిన రాజుపాలెం రమేష్‌కి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న పెదకూరపాడుకు చెందిన పమిడిపల్లి అనిల్‌కుమార్ స్నేహితుడు. అయితే తాను కెమికల్ వేస్ట్ బిజినెస్ చేస్తున్నానని, సదరు వ్యాపారంలో పెట్టుబడులు పెడితే ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పినమ్మించాడు. ఈ క్రమంలో రమేష్‌తో పాటు తనకు తెలిసిన వారి వద్ద సుమారు 15 కోట్ల రూపాయలు డిపాజిట్ల రూపంలో వసూలు చేశాడు. లక్ష పెట్టుబడి పెడితే వారికి రెండు నెలల్లోనే లక్షన్నర ఇస్తానంటూ నమ్మించేవాడు. వారికి నమ్మకం కల్పించేందుకు మొదట్లో ఎక్కువ మొత్తంలో వారి ఖాతాకు జమ చేస్తూ ఉండేవాడు. ఆ విధంగా నమ్మకం కలగడంతో వారు కోట్లలో పెట్టుబడులు పెట్టేవారు. ఈ విధంగా వసూలు చేసిన మొత్తాన్ని దారి మళ్లించాడు. ఇలా సుమారు 32 మంది నుంచి డిపాజిట్ల రూపంలో అనిల్‌కుమార్ రూ. 15 కోట్లు వసూలు చేశాడు. వారికి నమ్మకం కలిగించే క్రమంలో సుమారు రూ. 9 కోట్లు వరకు వెనక్కు వారి ఖాతాకు జమ చేశాడు. కాగా మోసపోయిన బాధితుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీనిలో భాగంగా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు వెస్ట్ డీఎస్పీ అరవింద్ ఆధ్వర్యంలో అరండల్‌పేట సీఐ వీరాస్వామి నిందితుడు అనిల్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు గతంలో గుంటూరులో ఒక కళాశాలలో చదువుకుని, హైదరాబాద్‌కి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అనంతరం హైదరాబాద్‌లోని సన్ సిటీలో నివసిస్తూ కొంత కాలం కెమికల్ ఫ్యాక్టరీలో ఉద్యోగిగా పని చేశాడు. ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముందుగా తన స్నేహితుల వద్ద కొంత డబ్బు తీసుకొని శానిటైజర్ల వ్యాపారం చేయగా సదరు వ్యాపారంలో నష్టం వచ్చింది. చెడు వ్యసనాలకి బానిసయ్యాడు. ఆ అప్పులు తీర్చటానికి, అంతేగాకుండా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రమేష్ వద్ద, అతనికి తెలిసిన వారి వద్ద ఎస్ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ, కెమికల్ రీసైకిలింగ్, కెమికల్ వేస్టేజ్‌లో డబ్బులు పెట్టుబడిగా పెడితే ఎక్కువ లాభాలు ఇస్తాను అని మాయ మాటలు చెప్పాడు. వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని మొదటి విడత ఇచ్చిన డబ్బులకి ఎక్కువ డబ్బులు లాభంగా ఇచ్చి వారికి నమ్మకం కలిగించాడు. ఇప్పటి వరకు సుమారు 32 మంది వద్ద నుంచి ఎక్కువ మొత్తంలో అంటే సుమారు 15 కోట్ల రూపాయల డబ్బులు వసూలు చేశాడు. పలువురిని మోసగించిన కేసులో పమిడిపల్లి అనిల్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంకా ఈ కేసులో బాధితులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్, అరండల్‌పేట సీఐ వీరాస్వామి, వెనుక నిందితుడు అనిల్‌కుమార్

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

● ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

పెదనందిపాడు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తల్తెకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ బీ రమేష్ అన్నారు. మండల పరిధిలోని వరగాని, పెదనందిపాడు గ్రామాల్లోని తాగునీటి చెరువులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నీరు రంగు మారి దుర్వాసన వస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, నీటిని ఫిల్టర్ చేసి అందించాలని తెలిపారు.

సీఆర్డీఏ భూముల్లో పంట తొలగింపు



ఉద్దండ్రాయునిపాలెంలో మొక్కజొన్న పైరును తొలగిస్తున్న సీఆర్డీఏ అధికారులు, పోలీసులు

తుళ్లూరు, (ఉద్దండ్రాయునిపాలెం), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సీఆర్డీఏ భూముల్లో వేసిన మొక్కజొన్న పంటను గురువారం దున్నేశారు. ఉద్దండ్రాయునిపాలెం పరిధిలో పంటను ట్రాక్టర్ల సాయంతో తొలగించారు. రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పంటలు వేయటం చేయవద్దని సీఆర్డీఏ అధికారులు ఇప్పటిదాక హెచ్చరిస్తూ వచ్చారు. లాభం లేకపోవటంతో తొలగింపు చర్యలు చేపట్టారు. పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి పంట తొలగించారు.

నిత్యాన్నదానానికి రూ.5 లక్షల విరాళం



విరాళం పత్రాలను ఈవో రామకోటిరెడ్డికి అందజేస్తున్న దాతలు

మంగళగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి దాతలు రూ.5,05,516లను విరాళంగా అందించారు. తాడేపల్లి మండలం పెనుమాక గ్రామానికి చెందిన కళ్లం శివారెడ్డి తన కుటుంబసభ్యుల పేరు మీద విరాళం మొత్తాన్ని ఆలయానికి అందిస్తూ సంబంధిత పత్రాలను గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డికి అందజేశారు.

యువగళం ద్వారా రాష్ట్రాన్ని రక్షించిన లోకేశ్

టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి

ఫిరంగిపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): యువగళం పాద యాత్ర ద్వారా రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని నారా లోకేశ్ రక్షించారని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి కోటేశ్వరరావు అన్నారు. ఫిరంగిపురంలోని పార్టీ కార్యాలయంలో నారా లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేసిన ఆయన మాట్లాడారు. గతంలో పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా అనేక సంస్కరణలకు నాంది పలికారన్నారు. తెలుగుదేశం కార్య కర్తలకు అండగా సంక్షేమ కార్యక్రమాలు, ఇన్సూరెన్స్‌లు అమలు చేస్తున్నారన్నారు. విద్యామంత్రిగా అనేక సంస్కరణలకు తెరతీసి రాష్ట్రాన్ని విద్యలో ముందుండే విధంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పెరికల అప్పారావు, పసల థామస్, గోలి బాల జోజి, ఆరె పున్నారెడ్డి, గుండెగ జోజి, హరిబాబు, సంపతు నాగేశ్వరరావు, బంద నాథం సతీష్, కొలగాని కొండలు, రత్నరాజు, షేక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ ఆస్తుల పరిరక్షణే ధ్యేయం

● డిప్యూటీ సీఈవో సీహెచ్ కృష్ణ

పెదనందిపాడు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ ఆస్తులను పరిరక్షించడమే ధ్యేయమని డిప్యూటీ సీఈవో సీహెచ్ కృష్ణ అన్నారు. మండలపరిధిలోని ఏబీపాలెం, పెదనందిపాడులోని జిల్లాపరిషత్‌కు సంబంధించిన పొలాలు, జిల్లా పరిషత్ పాఠశాల కాంప్లెక్స్‌లను గురువారం పరిశీలించారు. ఏబీపాలెంలోని జిల్లా పరిషత్ పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, తరగతి గదులు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని హెచ్‌ఎం సీఈవో దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ఏఈని ఆదేశించారు. పెదనందిపాడు జిల్లాపరిషత్ కాంప్లెక్స్‌లోని 16 షాపులు ఏడాది నుంచి రూ.12.60లక్షల అద్దె బకాయిలున్నాయని, వాటిని వెంటనే యజమానులు జమచేయాలన్నారు. త్వరలో కాంప్లెక్స్ ఎదుట సైడు కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏవో నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమేష్‌లు ఉన్నారు.

24 గంటలు అందని వైద్యం

● పట్టించుకోని అధికారులు

పెదనందిపాడు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 24 గంటలూ రోగులకు మెరుగైన సేవలు అందించాల్సిన వైద్యులు నిర్లక్ష్యపు నీడలో రాజ్యమేలుతున్నారు. ఏదో వచ్చామా వెళ్లామా అన్నట్లుగా ఇక్కడి వైద్యుల తీరు ఉంటుంది. అడిగే వారు లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులతో పాటు సిబ్బంది ఆడిందే పాట పాడిందే పాటగా ఉంటుంది. పగటి పూట అంతంత మాత్రంగా అందతున్న వైద్య సేవలు రాత్రి అయ్యేసరికి మూతబడిపోతన్నాయి. నైట్ వాచ్‌మనే ఈ వైద్యశాలకు దిక్కవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో ఏర్పడ్డ నిర్లక్ష్యపు రోగము నుండి వైద్య ఆరోగ్య శాఖ ఇంకా బయటకు వచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. చిన్న సమస్య వచ్చినా ప్రత్తిపాడు, గుంటూరు, పొన్నూరు పట్టణాల వైపు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

- నియోజకవర్గంలో మెగా రక్తదాన శిబిరాలు
- వాడవాడలా పేదలకు అన్నదానం
- విద్యార్థులకు స్టేషనరీ, స్కాలర్‌షిప్పులు
- పేదలకు దుప్పట్లు, నిత్యావసరాలు
- సేవా నిరతిని చాటిన తెలుగు తమ్ముళ్లు



రక్తదాతలను అభినందిస్తున్న ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పోతినేని శ్రీనివాసరావు తదితరులు



నృసింహాలయంలో పూజలు నిర్వహించిన టీడీపీ శ్రేణులు

మంగళగిరి సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని మంగళగిరి నియోజకవర్గంలో గురువారం టీడీపీ శ్రేణులు, ప్రజలు వేడుకగా జరుపుకున్నారు. వాడవాడలా, గ్రామ గ్రామ కేకులు కట్ చేసి మంత్రి లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు సేవా కార్యక్రమాల ద్వారా తెలుగు తమ్ముళ్లు సేవా నిరతిని చాటుకున్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాల్లో అన్ని మండలాల్లో కలిపి 534 మంది రక్తదానం చేశారు. తాడేపల్లి మండలంలో 94 మంది, తాడేపల్లి పట్టణంలో 70 మంది, దుగ్గిరాల మండలంలో 86 మంది రక్తదానం చేశారు. మంగళగిరి, పట్టణం, మండలానికి కలిపి మయూరి టెక్ పార్కు ఎదురుగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రారంభించారు. ఈ శిబిరంలో 284 మంది రక్తదానం చేశారు. ఎమ్మెల్సీ అనురాధ మాట్లాడుతూ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని, గెలుపు బాట వేసుకున్న గొప్ప నాయకుడు మంత్రి లోకేశ్ అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగుతున్న లోకేశ్ భవిష్యత్తులో ప్రజల కోసం మరింత కష్టపడి ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.



పెదవడ్లపూడిలో కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

యువతకు మంత్రి లోకేశ్ స్ఫూర్తి

● ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ఓటమితో ఏమాత్రం కుంగిపోకుండా తనను తాను విజయ శిఖరంగా మలుచుకున్న మంత్రి నారా లోకేశ్ నేటి యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంత్రి లోకేశ్ జన్మదినం సందర్భంగా సోలార్ సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి వీవర్స్ కాలనీలోని మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు వెయ్యి మందికి థర్మల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి లోకేశ్ యువగళం పాదయాత్రలో విద్యార్థులు, యువత సమస్యలను తెలుసుకుని నేడు ఆ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులు లోకేశ్‌ను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో సోలార సంస్థ సీఈవో గోపాల్, ఖేల్ ఇండియా ప్రతినిధి కాకాణి తరుణ్, హెచ్‌ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● మంగళగిరి మండల పరిషత్ కాంప్లెక్స్ వద్ద కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ రాయబారం, దుర్యోధనుడి మయసభ నాటకాలను ప్రదర్శించి, పేదలకు అన్నదానం చేశారు. కోగంటి సాంబశివరావు జ్ఞాపకార్థం దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, చిరువ్యాపారులకు తోపుడు బండ్లను టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. టీడీపీ నేత జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పాతమంగళగిరి జీఆర్ స్కూల్ విద్యార్థులకు నోటుపుస్తకాలు, స్టేషనరీ కిట్లు పంపిణీ చేశారు. శ్రీకృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో దుప్పట్లు, పండ్లు అందజేశారు. పీఈపీఎల్ అధినేత పితాళ్ల మస్తాన్‌రావు ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరు కులు, వంద మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఎర్రబాలెం బసవతారక నగర్‌లో హాసిని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య ప్రారంభించారు. అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పయనీర్ గ్రూపు, ఫోన్ఎక్స్, ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ సహకారంతో శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. చిల్లపల్లి యూత్ ఆధ్వర్యంలో నవులూరు షారోన్ ఆశ్రమంలో చిన్నారులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. పెదవడ్లపూడిలో టీడీపీ నేతలు కేకు కట్ చేశారు. కాజ గ్రామంలో డాక్టర్ ఆరుమళ్ల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్కే సీవీ చిల్డ్రన్స్ ట్రస్టు ఆమోదిని బాలికల ఆశ్రమంలో కేకు కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ ధర్మకర్త తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, నేతలు గుత్తికొండ ధనుంజయరావు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, తోట పార్థసా రథి, మున్నంగి శివశేషగిరిరావు, సంకా బాలాజీగుప్తా, గాదె పిచ్చిరెడ్డి, వాకా మాధవరావు, మహమ్మద్ ఇబ్రహీం, ఆరుద్ర భూలక్ష్మి, జవ్వాది కిరణ్‌చంద్, మాదల రమేష్‌బాబు, యేళ్ల శివరామయ్య, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, రంగిశెట్టి పెద్దబ్బాయ్, గోసాల రాఘవ, జంజనం వెంకట సుబ్బారావు, షేక్ జిలానీ, జంజనం వెంకట సాంబశివరావు, కోగంటి బాబి, సుఖమంచి గిరి, గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాస రావు, పడవల మహేష్, ఆకురాతి నాగే ద్రం, కందుల నాగార్జున, వేమూరి మైనర్‌బాబు, తాడిబోయిన మహేష్, దామర్ల తారకనాథ్, జొన్నాదుల బాలకృష్ణ, షేక్ సుభానీ, నజీర్, బాసాటి పానకాలు, జగ్గారపు రాము, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు థర్మల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

తాడేపల్లి పట్టణంలో..

తాడేపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో 70 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు దారా దాసు, దానబోయిన సుందరరావు, అన్నే కుసుమ, పుల్లారెడ్డి, బెజ్జం రామకృష్ణారావు, ఇట్టా భాస్కర్, డి.సాంబిరెడ్డి, జెక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జుంజు మరియదాసు, కే నిర్మల పాల్గొన్నారు.

తాడేపల్లి మండలంలో..

తాడేపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న చిగురు ఆశ్రమంలో టీడీపీ నేత కొల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మండల నేతలు పాల్గొని కేక్ కట్ చేసి బాలబాలికలకు పుస్తకాలు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం, రక్తదానం నిర్వహించారు. వడ్డేశ్వరంలో సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, ఈపూరి కోటయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు, ఎయిమ్స్ హాస్పిటల్ రోడ్డు వద్ద కేక్ కటింగ్ చేశారు. ఉండవల్లి జేఎస్ఎన్ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పలకలు పంపిణీ చేశారు. ఆయా కార్య క్రమాల్లో మండల అధ్యక్షులు అమరాసుబ్బారావు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కళ్లం రాజశేఖర్‌రెడ్డి, కొమ్మారెడ్డి కిరణ్, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్య నారాయణ, కొల్లి శేషు, జంగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిగురు ఆశ్రమంలో అన్నదానం

టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాదెండ్ల బ్రహ్మం చౌదరి ఆధ్వర్యంలో నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. చిగురు ఆశ్రమంలో అనాధ పిల్లలు చేత కేకు కోయించి, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మం చౌదరి విలేకరులతో మాట్లాడుతూ.. లోకేష్‌తో ఏ అంశంలో పోటీ పడలేని జగన్, వందల కోట్లు ఖర్చు పెట్టి, నారా లోకేశ్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సామాజిక మాధ్యమాల్లో ఎంత ప్రయత్నం చేసినా, ఎదుర్కొని నిలపడ్డ నిజమైన హీరో లోకేశ్ అని కొనియాడారు.



చిగురు ఆశ్రమంలో పాల్గొన్న రాష్ట్ర, మండల టీడీపీ నేతలు

పండుగలా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు



దుగ్గిరాల టీడీపీ కార్యాలయంలో రక్తదానం చేస్తున్న ప్రియదర్శినీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో చైర్మన్ రామారావు, టీడీపీ నాయకులు

దుగ్గిరాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): యువతకు ఉపాధి, ఐటీ రంగంలో అగ్రస్థానం కోసం నిత్యం శ్రమిస్తున్న మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలను అందిస్తున్నారని ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను మండలంలోని పలుగ్రామాల్లో పండుగలా నిర్వహించారు. మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మండల ఉపాధ్యక్షురాలు సాయి చైతన్య, గూడూరు వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ తాళ్ల అశోక్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో కలిసి టీడీపీ కార్యాలయంలోనూ, అన్నక్యాంటిన్ వద్ద లోకేశ్ పుట్టినరోజు కేకును కట్ చేశారు. తొలుత రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం జరిపిన అనంతరం టీడీపీకి చెందిన 45 మంది యువకులు, 50మందికి పైగా చింతలపూడి ప్రియదర్శినీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 55మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. చిలువూరు మెయిన్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద, దళితవాడలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద దుగ్గిరాల, చిలువూరు, ఈమని, రేవేంద్రపాడు, మంచికలపూడి, కేఆర్ కొండూరు తదితర గ్రామాల్లో కేకును కట్‌చేసి జరుపుకున్నారు.

రక్తదాన శిబిరాన్ని సందర్శించిన కళాశాల చైర్మన్ రామారావు, లోకేశ్ పుట్టిన రోజుకు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి, మాజీఎంపీపీ ఉన్నం రూస్సీ, పలువురు కళాశాల అధ్యాపకులు, మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, సర్పంచ్ సిద్దెల శ్రీవాణీ ఉజ్వల హరిణి, దేవరపల్లి చంటి, తోటకూర సీతారామయ్య, పసుపులేటి రవియాదవ్, వల్లూరు నరసింహారావు, దోస్త్ సభ్యులు జంపాల సుబ్బారావు, శ్రీనివాసరావు, మైనార్టీసెల్ నాయకులు పాల్గొన్నారు.

● **ప్రత్తిపాడు (ఆంధ్రజ్యోతి):** స్థానిక టీడీపీ కార్యాలయంలో లోకేశ్ జన్మదిన కేక్‌ను మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్‌తో కలసి స్థానిక నాయకులు కట్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయినంపూడి నాగేశ్వరరావు, కుర్రి సుబ్బారెడ్డి, ఆలపాటి పాండురంగారావు, బొందలపాటి శేషిరెడ్డి, పమిడి వెంకట్రావు, చిన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

● **పెదనందిపాడు(ఆంధ్రజ్యోతి):** పెదనందిపాడులో తెలుగుయువత, కొప్పర్రులో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌లను కట్ చేసి, స్వీట్లు పంచి లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ముద్దన నగరాజకుమారి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉపాధి కల్పన, ధ్యేయంగా యువనేత లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మంగళగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డుకు మాజీ జడ్పీటీసీ, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నేతలు నీలం అంకారావు, ఆకుల ఉమామహేశ్వరరావు, ఫిరోజ్ ఖాన్, రంగారావు, యలమంచిలి పద్మజ, చిలుకోటి అంజయ్య, సత్యనారాయణ, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థలం సర్వేపై ఉద్రిక్తత

● భారీగా మోహరించిన పోలీసులు

మేడికొండూరు(పేరేచర్ల), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండలం పేరేచర్లలో రెవెన్యూ అధికారులు గురువారం చేపట్టిన పంచాయతీ స్థలం సర్వేను కొందరు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సర్వేను సమీప స్థలానికి చెందిన వారు అడ్డుకుంటున్నారని, బందోబస్తు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులు చేసిన విజ్ఞప్తి మేరకు పోలీసులు భారీగా మోహరించారు. వాగ్వివాదాల మధ్య సర్వేను పూర్తి చేసి రాళ్లను వేశారు.

విద్యార్థుల మధ్య విద్యాశాఖ మంత్రి పుట్టినరోజు

తాడేపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలంలో మంత్రి, యువనేత నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండిమెడలో టీడీపీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మండల కార్యాలయంలో కిరణ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ విద్యా ర్థుల మధ్య విద్యాశాఖ మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లోకేశ్ ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. కార్యక్రమంలో తెలుగురైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, పఠాన్ ఖాసింఖాన్, సాంబిరెడ్డి చిగురుపాటి సుబ్బారావు, అనుమోలు ఆంజనేయులు, గుండిమెడ రమేష్, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గుండిమెడ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కటింగ్‌లో పాల్గొన్న కొమ్మారెడ్డి కిరణ్ తదితరులు

ఉత్సాహంగా లైవ్ మ్యూజికల్ షో



గీతాలను ఆలపిస్తున్న నేపథ్య గాయకులు

మంగళగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా ఫ్రైడ్ మంగళగిరి పేరిట గురువారం సాయంత్రం మంగళగిరిలో నిర్వహించిన లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. మంగళగిరి గౌతమబుద్ధ రోడ్డు వెంబడి ఎన్నారై జంక్షన్ సమీపంలో మయూరి టెక్ పార్కు ఎదురుగా ఆహ్లాదకర వాతావరణంలో ఈ మ్యూజిక్ షో జరిగింది. ప్రముఖ సింగర్లు సమీరా భరద్వాజ్, సాకేత్, సాయిశిల్ప, హనుమాన్‌లు మనస్సుకు హాయిగొల్పే పాటలతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో కుటుంబసభ్యులతో హాజరై మ్యూజిక్ షోను తిలకించారు. ఉత్సాహపూరితమైన పాటలకు నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. మన మంగళగిరి-మన లోకేశ్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ మంత్రి లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈవెంట్‌కు సేల్, సక్కు, మార్కోరోస్, ఉషోదయ సంస్థలు స్పాన్సర్లుగా వ్యవహరించాయి. ఉచిత ప్రవేశం కల్పించడంతో ప్రేక్షకులు, సంగీతాభిమానులు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

టీడీపీ భవిష్యత్తు నాయకుడు లోకేశ్

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, పాల్గొన్న నియోజకవర్గ నాయకులు

గుంటూరు (తూర్పు), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): టీడీపీ భవిష్యత్తు నాయకుడు నారా లోకేశ్ అని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. విద్యానగర్లో క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు కోసం కష్టపడుతున్నారని అన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడి, వారి సంక్షేమానికి లోకేశ్ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వందనాదేవి, కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరారవు, మన్నవ వంశీకృష్ణ, ఇమ్మడి మల్లికార్జునరావు, కార్పొరేటర్లు స్మితపద్మజ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

● టీడీపీలోకి పలువురు చేరిక

స్థానిక అంకిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ శ్యామల బ్రహ్మారెడ్డి, ఆయన అనుచరులు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. ఆయనకు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నారని, త్వరలోనే వైసీపీ ఖాళీ అవుతుందని అన్నారు.

అనాథ, పేద విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

● ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకల సందర్భంగా తెలుగుయువత ఆధ్వర్యంలో తాడికొండ శివారు బడేపురంలోని శాంతి నిలయం సోషల్ సర్వీస్ సొసైటీలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి 40 మంది బాలబాలికలకు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ చేతులమీదుగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి లోకేశ్‌కు జన్మదిన శుభాకంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్, తెలుగుయువత అధ్యక్షుడు చిగురుపాటి అనూప్, టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దూరి హనుమంతరావు, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, దామినేని శ్రీనివాసరావు, తాటి తులసీరామ్, గుంటుపల్లి మధుసూ దనరావు, రాష్ట్ర బీసీ మేదర సాధికార కన్వినర్ ధూళిపాళ్ల ఏసుబాబు, బీసీ సెల్ నాయకులు నీలాల కృష్ణారావు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాని, టీడీపీ సీనియర్ నాయకులు యడ్లపల్లి సాంబశివరావు, గడ్డిపాటి సాంబశివరావు, మన్నె రమేష్‌బాబు, తహసీల్దార్ కే నాసరయ్య, సీఐ కేవాసు, ఎస్ఐ జోజి బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● తాడికొండ పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద లోకేశ్ పుట్టిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ కేక్ కట్ చేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

● తాడికొండలోని శ్రీవెల్లంకి వెంకటప్పయ్య ఉన్నత పాఠశాలలో 300మంది విద్యార్థులకు తెలుగుయువత బండ్లమూడి లింగయ్య చౌదరి అధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులమీదుగా పండ్లు పంపిణీ చేశారు.

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేత



రాయపూడిలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేస్తున్న టీడీపీ నాయకులు

తుళ్లూరు,(రాయపూడి) జనవరి 23 (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని రాయపూడి గ్రామంలో మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చిరు వాపారులకు టీడీపీ నాయకులు గురువారం తోపుడు బండ్లు అందజేశారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్‌కుమార్ లోకేశ్ స్ఫూర్తితో మండల వ్యాప్తంగా ఇప్పటివరకు వంద మందికి పైగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు. టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్లు, కూరగాయలు, పండ్లు కాయలు అమ్ముకునే 17 మందికి తోపుడు బండ్లను అందజేశారు. కార్యక్రమంలో రాయపూడి గ్రామ అధ్యక్షుడు మూల్పూరి శ్రీనివాసరావు, నాయకులు చిలకా బసవయ్య, సాహెబ్ జాన్, జమ్ముల అనిల్, బండ్ల పటాభి రామయ్య, జమ్ముల హరి కిరణ్(బాబి), కొల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ రేట్ తగ్గించేందుకు ప్రయత్నం చేస్తా

● సౌత్ జోన్ డీఎస్పీ భానోదయ

ప్రత్తిపాడు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): క్రైమ్ రేట్ తగ్గించేందుకు ప్రయత్నం చేస్తానని గుంటూరు సౌత్ జోన్ డీఎస్పీ భానోదయ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమె ప్రత్తిపాడు సర్కిల్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌ను పరిశీలించిన ఆమె రికార్డులు తనిఖీ చేసి ప్రత్తిపాడు పరిస్థితులపై సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగేంద్రలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాల నియంత్రణ అనేది ముఖ్యమన్నారు. ప్రత్తిపాడు జాతీయ రహదారి పరిధిలో జరుగుతున్న ప్రమాదాల విషయంపై చర్చించగా మూడు నెలల నుంచి ఒక్క ప్రమాదం కూడా జరగలేదని, అందుకు తాము తీసుకున్న చర్యల గురించి వివరించారు. అలాగే ప్రత్తిపాడు లిమిట్స్‌లో పలు విషయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు

పెదనందిపాడు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు సౌత్‌జోన్ డీఎస్పీ భానోదయ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌ను గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు, ఈజీ మనీ, సైబర్ నేరగాళ్ల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ నెలకొల్పాలని ఎస్ఐ మధుపవన్‌కు సూచించారు. ఆమె వెంట సీఐ ఉన్నారు.

సంగంజాగర్లమూడిలో రోడ్డు ప్రమాదం

తెనాలి రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెనాలి - గుంటూరు ప్రధాన రహదారిలో సంగంజాగర్లమూడి వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పి. వీరయ్య (45) రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ అతడిని ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలతో రక్తపుమడుగులో ఉన్న క్షతగాత్రుడిని స్థానికులు 108 ద్వారా వైద్యశాలకు తరలించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని రూరల్ పోలీసులు తెలిపారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఇసుక రీచ్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

● ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్

కొల్లిపర, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఇసుకరీచ్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ స్వప్నిల్‌పవార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి, పిడపర్తిపాలెం, బొమ్మువానిపాలెం ఇసుక రీచ్‌లను ఆయన తనిఖీ చేశారు. కూలీలు ట్రాక్టర్లతో పోస్తున్న ఇసుకను పరిశీలించారు. ఈ సందర్భంగా స్వప్నిల్ పవార్ మాట్లాడుతూ ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే వాహనాలకు ఇసుక లోడు చేయాలన్నారు. కృష్ణానదిలో పెట్టి ఎక్స్‌కవేటర్లతో లారీలకు ఇసుకను లోడుచేస్తే నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కూలీలతో ఇసుకను ట్రాక్టర్లకు పోసి అక్కడి నుంచి ఒడ్డుకు తరలించాలన్నారు. ఒడ్డుకు తరలించిన తర్వాతే ఎక్స్‌కవేటర్‌తో లారీలకు ఇసుక నింపాలన్నారు. 6 గంటల తర్వాత డంపింగ్ దగ్గర కూడా ఇసుకను లోడు చేయకూడదన్నారు. ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ సిద్ధార్థ, విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ కోటేశ్వరరావు, మైనింగ్ ఆర్ఐ అంజనేయులు, విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, ఆర్ఐ వంశీ పాల్గొన్నారు.



పిడపర్తిపాలెంలో ఇసుకరీచ్‌ని తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ స్వప్నిల్‌పవార్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. రూరల్ పోలీసులు కథనం ప్రకారం మెరుపుమాల రత్నకుమారి (40), భర్త సుందరరావుతో కలిసి జీబీసీ రోడ్డుపై గుంటూరు వైపు నుంచి పొన్నూరు వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. పచ్చలతాడిపర్రు గ్రామం వద్ద దంపతులు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా వెనక వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో మహిళ రత్నకుమారి సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. భర్త సుందర్‌రావు గాయపడ్డారు. రత్నకుమారి స్వగ్రామం తెనాలి సమీపంలోని చావావారిపాలెంగా తెలిసింది. రోడ్డు ప్రమాదంపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రత్నకుమారి



నండూరులో వింత దూడ జననం

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు మండలం నండూరు గ్రామంలో వింత దూడ జన్మించిన సంఘటన గురువారం జరిగింది. నండూరుకు చెందిన ఊరబండి వెంకటేశ్వర్లు పశువు నెలల నిండిన తర్వాత ఈ న లేక ఇబ్బంది పడుతుందటే గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ నాగార్జునకు సమాచారం అందించారు. పశును పరిశీలించిన డాక్టర్ నాలుగు గంటల పాటు శ్రమించి శస్త్ర చికిత్సచేసి దూడను బయటికి తీశారు. అయితే జన్మించిన దూడ రెండు తలలు, ఆరు కాళ్లు, రెండు తోకలతో జన్మించింది. పుట్టిన కొద్ది సేపటికే దూడ మరణించింది. అయితే శాస్త్ర చికిత్స చేసిన పశువు కూడా కొద్దిసేపటికి మృతి చెందడంతో ఊరబండ వెంకటేశ్వర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. వింత దూడను నండూరు వాసులు ఆసక్తిగా తిలకించారు. పశువైద్యాధికారి డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ జన్యుపరమైన లోపాలతోనే ఈ దూడ జన్మించినట్లు చెప్పారు.

నేడు యోధా కథా సంకలనం పరిచయ సభ

తెనాలి అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కథ సంకలనం యోధా పరిచయ సభను శుక్రవారం కవిరాజా పార్కులో నిర్వహించనున్నారు. సాహితీ సాంస్కృతిక వేదిక భిన్న స్వరాలు ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో స్త్రీ వాద రచయిత్రి ఓల్గా, చినుకు సంపాదకుడు నండూరి రాజగోపాల్, రచయిత్రి మందలపు హైమావతి ప్రసంగిస్తారని తెలిపారు. సామాజిక సవాళ్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన యోధుల జీవిత కథలను అందులో ముద్రించారని నిర్వాహకులు నాగేశ్వరరావు తెలిపారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఫటా ఫట్

బోదవ్యాధిపై అవగాహన ఉండాలి

● సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి



తెనాలి, మారీసుపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దోమల కారణంగా వ్యాప్తి చెందే బోద వ్యాధి (ఫైలేరియా)పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి చెప్పారు. బోదవ్యాధికి తీసుకోవల్సిన జాగ్రత్తలపై గురువారం ఆంధ్రజ్యోతికి తెలిపిన వివరాలు.

ప్రశ్న: బోదవ్యాధి ఎలా వస్తుంది?

జ: మురుగు కాలువల పక్కన నివసించేవారికి, బోద వ్యాధిగ్రస్తున్ని కుట్టిన దోమ ఆరోగ్యవంతులను కుట్టినా ఈ వ్యాధి వస్తుంది. మురుగు నీటిలో పెరిగే క్యూలెక్స్ దోమకాటు వలన ఇది వస్తుంది.

ప్రశ్న: వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి ?

జ: జ్వరం రావడం, వణుకు, చలి, శరీర నెప్పులు, కాళ్ళు, గజ్జలు, వృషణాలు, ఆడవారి రొమ్ము, చంకల్లో వాపు కనబడుతుంది.

ప్రశ్న: వ్యాధిని ఎలా నిర్ధారిస్తారు ?

జ: రక్తపరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారిస్తాం.

ప్రశ్న: వ్యాధి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

జ: ఈ వ్యాధి లక్షణాలు కనిపించినవారు వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడి తగ్గించుకోవచ్చు, నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాల వ్యాధిగా మారే ప్రమాదం ఉంది.

ప్రశ్న: వ్యాధిబారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి?

జ: ఇంటి పరిసరాల పరిశుభ్రతలను పాటించి వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చు.

కొనసాగుతున్న సదరం సర్టిఫికెట్ల పరిశీలన

తెనాలి రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ వైద్యశాల తెనాలిలో సదరం సర్టిఫికెట్ల ద్వారా పింఛన్‌పొందుతున్న బాధితుల రీ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిజమైన అనారోగ్య సమస్యలు ఉన్న వారితో పాటు ఆరోగ్యవంతులకు సైతం సర్టిఫికెట్లు జారీచేసి పింఛన్ అందిస్తున్నారన్న ఆరోపణలపై ప్రభుత్వం రీ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టింది. అందులో భాగంగా తెనాలిలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో ప్రత్యేక శిబిరాల ద్వారా నిపుణులైన వైద్యబృందంతో వైద్యపరీక్షలు జరుపుతున్నారు. పెద్దసంఖ్యలో బాధితులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. శుక్రవారం కూడా ప్రత్యేక శిబిరం కొనసాగనుంది. పలువురు వైద్యులు, సచివాలయ, హెల్త్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

25, 26న మందుల దుకాణాల మూసివేత

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఈ నెల 25వ తేదీ నుంచి రెండు రోజులు పాటు సభ్యులందరూ తమిళనాడు వెళుతున్నందున పట్టణంలోని మెడికల్ షాపులు మూసివేయనున్నట్లు అసోసియేషన్ నాయకులు గురువారం తెలిపారు. ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో రెండు షాపులు, గాంధీ బొమ్మ సెంటర్లోని రెండు షాపులు, హాస్పిటల్స్‌లోని మెడికల్ షాపులు మాత్రమే తెరిచి ఉంచనున్నట్లు చెప్పారు.

దైవ భక్తితోపాటు దేశభక్తి కలిగి ఉండాలి

● జిల్లా ధర్మప్రచారక్ జంజనం

తెనాలి రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దైవ భక్తితోపాటు దేశభక్తిని కూడా ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్ఎస్ఎఫ్), జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. గురువారం మండలంలోని అంగలకుదురులో దాసకుటి ఆశ్రమంలో రాబోయే రిపబ్లిక్ డేను పురస్కరించుకుని భరతమాత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు పోరాడి ప్రాణాలు అర్పించారని వారి పోరాటాల ఫలితంగానే నేడు భారతీయులందరూ అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలన్నారు. ఆ మహనీయులను మననం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భరత జాతి గొప్పదనాన్ని పిల్లలకు ప్రతి తల్లిదండ్రులు చాటిచెప్పి దేశభక్తులుగా తీర్చిదిద్దాలని కోరారు. తొలుత భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెనాలి సబ్‌డివిజన్ కన్వీనర్ కడియాల సునీల్‌కుమార్ పర్యవేక్షణలో పెద్దసంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.5 లక్షల విరాళం

మంగళగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి దాతలు రూ.5,05,516లను విరాళంగా అందించారు. తాడేపల్లి మండలం పెనుమాకకు చెందిన కళ్లం శివారెడ్డి విరాళం మొత్తాన్ని గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డికి అందజేశారు.



నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా పొన్నూరు, తెనాలిలో కేకును కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, దుప్పట్లు పంపిణీచేస్తున్న వెంకటపూర్ణచంద్, పార్టీ నాయకులు

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యా, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తూ, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూన్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ యువతకు ఓ ఆశాకిరణమని టీడీపీ నేతలు కొనియాడారు. గురువారం నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబురావు, పఠాన్ అహ్మద్ ఖాన్, బొర్రు రామారావు, పఠాన్ ఫైరోజ్ ఖాన్ మున్నంగి సుబ్బారెడ్డి జానీ బేగ్, దాసరి విజయ్, కరిముల్లా, బాజీ, ఎద్దు సోంబాబు, తోటకూర నరేష్, కత్తుల రవి, కిరణ్, శోభరాజ్ తదితరులు పాల్గొన్నారు.

● తెనాలి రూరల్, (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నీరుగార్చిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్ విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేశారని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. తెనాలిలోని ఆయన కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల కమిటీ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, రైతువిభాగ నాయకులు ఈదర పూర్ణచంద్, మునిపల్లి దుర్గ, నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, పి.రామ్మోహనరావు, ఆంజనేయులు, ఆలపాటి సురేంద్ర, ఎన్ రాము, కాకుమాను ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● తెనాలి రూరల్: వైసీపీ అరాచకపాలనకు ప్రజాగళం పాదయాత్రతో నారా లోకేశ్ చరమగీతం పాడారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరి ప్రసాద్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాలడుగు ప్రణీత్, మహమ్మద్ ఖుద్దుస్, ఈదర వెంకటపూర్ణచంద్, జొన్నాదుల మహేష్, వసంతం అశోకవర్ధన, కౌన్సిలర్ బోయపాటి అరుణ, దివి అనిత, ముల్లపూడి వెంకట్, ఫణిదపు దుర్గ పాల్గొన్నారు.

● తెనాలి అర్బన్: పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద షేక్ షమీర్ ఆధ్వర్యంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. టీడీపీ నాయకులు గుంటి వెంకట్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఖాదర్‌బాషా, రాకేష్, గోపి, రేవంత్, అఖిల్, కాలేషా, షరీఫ్ పాల్గొన్నారు.

● పెదకాకాని: టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో హైకోర్టు ఆవరణలో నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదానశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థులు 30 మంది రక్తదానం రక్తదానం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్ రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

● ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద టీఎన్‌టీయూసీ, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ బాణాసంచా మధ్య ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎడ్లూరి రాధాకృష్ణ, జవ్వాజి శ్రీనివాస్‌లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించగల సత్తా లోకేశ్‌కు ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు త్రిమూర్తి, బసవేశ్వరరావు యూనివర్సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, యూనివర్సిటీ మెయిన్ గేట్ ఎదుట కేక్ కట్ చేస్తున్న వర్సిటీ ఉద్యోగులు

ప్రజల సమస్యలను పరిష్కరించడానికే వార్డు పర్యటలు

మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘ పరిధిలోని వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడానికే వార్డు పర్యటనలు చేస్తున్నానని మున్సపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. గురువారం పట్టణంలోని 25, 26వ వార్డులలో జరుగుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రాధిక కల్వర్టులలో పేరుకుపోయిన సిల్ట్‌ను గమనించి వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో పోతురాజు వీధి ప్రజలు తమ వీధిలో వీధి లైట్లు వెలగటం లేదని అధికారులకు ఫిర్యాదుచేసినా మరమ్మతులు చేయడంలేదన్నారు. అధికారుల తీరుపై అహసనం వ్యక్తంచేసి సాయంత్రంలోపు వీధి లైట్లకు మరమత్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికిగాని అధికారులకు గాని తీసుకురావాలని సూచించారు. వార్డు ప్రజలు కూడా అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావాలని పరిసరాల పరిశుభ్రతలతోనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడానికి దోహద పడుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ సహకరించినప్పుడే అభివృద్ధి చెందిన పట్టణాలకు దీటుగా తెనాలి పట్టణాన్ని తీర్చిదిద్దగలమన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, తదితరులు

కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హెలెన్ నిర్మల, టీపీవో సాంబశివరావు, ఏఈ సునీల్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అపరాల పంటలు పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

పల్లాకు తెగులు నివారణ చర్యలు

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అపరాల పంటల్లో పల్లాకు తెగులు తట్టుకునే రకాలను సాగు చేసుకోవాలని లాంఫాం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ములుకుదురులో గురువారం మినుము పైరులో పల్లాకు తెగులు తట్టుకునే రకాల గురించి రైతులకు లాంఫాం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఎల్బీజీ 904, ఎల్‌బీజీ 932 మినుము రకం పల్లాకు తెగులు సమర్థవంతంగా తట్టుకోగలుగుతాయని సూచించారు. ఈ రకాలు సాగు చేసిన తరవాత మంచి విత్తనం వేరు చేసుకుని తదుపరి మూడు సీజన్లు పంట కాలనికి వినియోగించుకోవచ్చని సూచనలు చేశారు. మినుము పైరులో పల్లాకు తెగులు నివారణ సస్యరక్షణ చర్యలు గురించి అవగగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎం హరిసత్యనారాయణ, డాక్టర్ పి కిషోర్ వర్మ, ఏవో దేగల వెంకట్రామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇండో-నేపాల్ జంప్‌రోప్ చాంపియన్‌షిప్‌లో తెనాలి క్రీడాకారిణికి పతకాలు

తెనాలి, మారీసుపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జంప్‌రోప్ చాంపియన్‌షిప్ పోటీలలో తెనాలి క్రీడాకారిణి పలు విభాగాలలో పతకాలను సాధించింది. ఈ నెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నేపాల్‌లోని పోఖ్రాలో జరిగిన ఇండో-నేపాల్ జంప్‌రోప్ చాంపియన్‌షిప్ 2025 పోటీలలో తెనాలి వెస్ట్‌బెర్రీ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని కె. యుక్తాశ్రీ పాల్గొని ఎల్ఆర్ఎస్ గ్రూప్ ఈవెంట్‌లో బంగారు పతకాన్ని, 30 సెకన్లలో డబుల్ అండర్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని సాధించిందని కో ఆర్డినేటర్ మృత్యుంజయ్ తెలిపారు. గురువారం పట్టణంలో వెస్ట్‌బెర్రీ స్కూల్‌లో క్రీడాకారిణి యుక్తాశ్రీని స్కూల్ ప్రిన్సిపాల్ టి.సుబ్రహ్మణ్యం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్తాశ్రీ మరిన్ని చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మృత్యుంజయ్, అధ్యాపక అధ్యాపకరేత సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



జంప్‌రోప్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన యుక్తాశ్రీ

పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి: ఏడీ

తెనాలి రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగిరెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని నేలపాడులో పశువైద్యశిబిరంలో 56 గేదెలు, ఆవులకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాడి రైతులకు పశుపెంపకంపై అవగాహన కల్పించి కరపత్రాలు అందించారు. గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, వెటర్నరీ వైద్యురాలు అనూష, అబ్దుల్ ముజీర్ వైద్యసిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

రైతుల భూములను దేవదాయ భూములుగా మార్చారు

● తిరిగి భూ రికార్డుల్లో రైతుల పేర్లు చేర్చాలి ● తహసీల్దార్‌కు వినతి

తెనాలి రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లనుంచి రైతుల పేరుతో ఉన్న భూములను శ్రీసంగమేశ్వరస్వామి వారి ఆలయ భూములుగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సంగంజాగర్లమూడి రైతులు ఆరోపించారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి విచ్చేసిన సంగంజాగర్లమూడి రైతులు గోపాలకృష్ణను కలిసి భూ రికార్డుల్లో సంగమేశ్వరస్వామి వారి ఆలయ భూములుగా మార్పులు చేసిన రైతుల భూములను తిరిగి అప్పగించేలా సవరణలు చేసి ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పూర్వీకుల నుంచి వంశపారంపర్యంగా సంక్రమించిన తమ పంట భూములను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే భూ రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లను తొలగించి దేవదాయ భూములుగా నమోదు చేశారన్నారు. దీనిపై ఎన్నిసార్లు అధికారులను కలిసి విన్నవించినా ఫలితం లేదన్నారు. ఆ భూములున్న రైతులు బిడ్డలకు వివాహం జరిపి కట్నకానుకల కింద భూములను అప్పగిస్తే ఇప్పుడవి దేవదాయ భూములుగా మారడంతో కాపురాల్లో మనస్పర్థలు చోటుచేసుకుంటున్నాయని వాపోయారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో మంచి వైద్యం పొందేందుకు సైతం డబ్బులు అవసరమై ఉన్న భూమిని తనఖాపెట్టి వాటితో ఆరోగ్యం మెరుగుపరుచుకుందామనుకున్నా భూ రికార్డుల్లో తమ పొలాలు దేవాదాయ పొలాలుగా ఉండటంతో వాటి ద్వారా అప్పుపుట్టే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులతో కన్నీరు పెట్టించిన వైసీపీ ప్రభుత్వం నేడు అధికారం కోల్పోయిందన్నారు. కూటమి ప్రభుత్వమైనా గత ప్రభుత్వంచేసిన తప్పులను సరిదిద్ది రైతులకు భూములు చెందేలా చూడాలని కోరారు. భూములకు సంబంధించిన పత్రాలను తీసుకువచ్చి తహసీల్దార్‌కు అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో రైతులు ఆవుల కుమారస్వామి, మాదాళ రామకోటి, పాలడుగుప్రసాద్, ఆకుల ఏడుకొండలు, ఎమ్. వెంకటేశ్వరరెడ్డి, జె. ఏడుకొండలు, యన్నం శ్రీనివాసరావు, మల్లెంశెట్టి శ్రీనివాసరావు, పాలడుగు శ్రీనివాసరావు, రాగసుధ, శైలజ, శ్రీదేవి, మల్లీశ్వరి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఉసూరుమనిపిస్తున్న ప్రభుత్వం

● మాజీ ఎమ్మెల్యే శివకుమార్



వరికూటి అశోక్ బాబును సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా అనేక సంక్షేమ పథకాలతో పాలన సాగిస్తే కూటమి ప్రభుత్వం వాటన్నింటిని నిలుపుదలచేసి పేదలను ఉసూరుమనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ విమర్శించారు. రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన వటికూటి అశోక్‌బాబు తొలిసారి తెనాలి పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అతడిని దుశాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాటాలు చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబుకు సూచించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేటలో కుక్కల బెడద పరిష్కరించరూ...



వీధిలో అడుగడుగునా ఉన్న కుక్కలు

తెనాలి రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాజీపేటలో కుక్కల బెడదను పరిష్కరించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు. గ్రామంలోని తూర్పుబజారులో వీధి నిండా సంచరిస్తూ ఉన్న కుక్కలను చూసి ఆ ప్రాంతానికి రావాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి సమయంలో ద్విచక్రవాహనాలపై వెళ్లే వారిని సైతం కుక్కలు వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నట్లు ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. గ్రామంలో నెలకొన్న కుక్కల సమస్యపై అధికారులు స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.



దాతలు నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తదితరులు

పూర్వ విద్యార్థుల వితరణ హర్షణీయం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభ్యున్నతికి పాటుపడటం హర్షణీయని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు రూ.18.50 లక్షలతో నిర్మించిన తరగతి గదుల భవనాలను గురువారం ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. విద్యార్థులు దాతల స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు మాతృభాషపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. దేశంలో మహనీయులుగా పేరు పొందిన ప్రతి ఒక్కరూ మాతృభాషలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పెరగటం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చేలా ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి 36మంది పూర్వ విద్యార్థులు రూ.23లక్షల నిధులు సమకూర్చడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధి కావాల్సిన మౌలిక వసతులను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మలీల, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బండ్లమూడి బాబురావు, బొర్రు రామారావు, మాదాల వెంకటేశ్వరరావు, ఉప్పల సుకుమార్‌బాబు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులందరిని సమీకరించుకొని పాఠశాలకు నిధులు సమకూర్చిన రావూరి సురేంద్రరావు, పూర్వ విద్యార్థులను ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ సత్కరించారు. అనంతరం రూ.7 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ప్రారంభించారు.




స్టాల్స్‌లోని ఉత్పత్తులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, సీఎంఎం విజయకుమారి తదితరులు

మెప్మా మార్కెట్‌తో మహిళల ఆర్థికాభివృద్ధి

● మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థికాభివృద్ధి కోసం మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటు చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ సెంటర్‌లో పురపాలక సంఘ మెప్మా విభాగం వారు ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు మెప్మా ద్వారా వివిధ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇంటి వద్దే ఉత్పత్తులను తయారుచేసుకొని చిన్న వ్యాపారాలు చేసుకోవడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందవచ్చన్నారు. వివిధ సహాయక సంఘ సభ్యులు ఉత్పత్తిచేసిన పిండి వంటలు, పచ్చళ్లు, ఫ్యాన్సీ వస్తువులు, బ్యాగ్‌లు, దుస్తులు, బ్యాంగిల్స్ స్టాల్స్‌ను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. స్వయం సహాయక సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను తక్కువ ధరకే విక్రయిస్తున్నారని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మేనేజర్ చండీ దేవసేన, మెప్మా సీఎంఎం విజయకుమారి, మెప్మా సీవోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



వివిధ రంగాల్లో సేవలందించిన వారిని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం: వడ్లమూడి

తెనాలి అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి పేర్కొన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు అందిస్తున్న ఆరుగురిని గురువారం క్లబ్ కార్యాలయంలో సన్మానించారు. ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులను జల్లి జయశ్రీ, పాలడుగు అంజయ్య, ముత్యాల లక్ష్మీతులసి, వాలే రామారావు, గోవాడ వెంకటప్పారావు, తుమ్మల నాగేశ్వరరావులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు పాటుపడాలన్నారు. నేటి యాంత్రిక జీవనంలో ఎన్నో మార్పులకు సమాజం లోనవుతుందని, సమాజంలో ఏర్పడే అసమానతలను నివారించేందుకు మేధావులు, సంస్థలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ, దాతల సహకారం, సభ్యుల చేయూతతో క్లబ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, పాటిబండ్ల శివరంజని, పెరుమాళ్లు, అధ్యక్షుడు ఈదర శ్రీనివాసరావు, మురళీకృష్ణ, రమేష్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.